తెలంగాణ
TELANGANA MUCHATLU
TELTEL/2023/88710
ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
వరంగల్ | సంపుటి: 2 | సంచిక: 215 | గురువారం 26 –12–2024 | పేజీలు: 08 | వెల: 5 | www.telanganamuchatlu.in



ఉపాధి హామికి ...

# మెదక్ చర్చియే స్ఫూర్తి

- మాది పేద ప్రజల ప్రభుత్వం
- చర్చి నిర్వహణ కోసం రూ.30 కోట్లు
- ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తం
- మెదక్ జిల్లా అభివృద్ధి విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది..
- ఏ అవసరం ఉన్న మంత్రులు దామోదర, కొండా సురేఖ దృష్టికి తీసుకురండి..
- మెదక్ క్యాథెడ్రల్ చర్చిలో సీఎం రేవంత్ ప్రార్థనలు..

**హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:**

మెదక్ చర్చి శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. బుధవారం మెదక్ చర్చిలో క్రిస్మస్ వేడుకల కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఏసు భక్తులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.వందేళ్లు పూర్తి చేసుకుని మెదక్ చర్చి ఒక గొప్ప దేవాలయంగా గుర్తింపు పొందింది. అలాంటి చర్చి అభివృద్ధికి అవసరమైన నిధులు మా ప్రభుత్వం విడుదల చేసింది. ఈ చర్చికి నాకు గొప్ప అనుబంధం ఉంది.నేను పీసీసీ అధ్యక్షుడుగా ఇక్కడికి వచ్చి ఆశీస్సులు తీసుకున్నా.. మళ్లీ ముఖ్యమంత్రి హోదాలో ఈ చర్చికి వస్తానని ఆనాడు మాట ఇచ్చా అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.శతాబ్ది ఉత్సవాలతో పాటు భక్తులతో క్రిస్మస్ జరుపుకోవాలనే ఇవాళ ఇక్కడకు వచ్చా. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం. ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో దళిత, గిరిజన క్రైస్తవులకు అత్యధిక లబ్ది జరుగుతుంది. పేదలకు అందించే 200 యూనిట్ల ఉచిత విద్యుత్ లోనూ వారికి ఎక్కువ లబ్ధి జరుగుతోంది అని సీఎం రేవంత్ చెప్పారు.ఆనాడు క్రిస్టియన్ మెషినరీలు విద్య, వైద్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించారు. ఆ స్ఫూర్తితో కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ ,రాజీవ్ ఆరోగ్యశ్రీని తీసుకొచ్చింది. ఈ ప్రభుత్వం పేదల ప్రభుత్వం.మెదక్ జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు వెళుతుంది అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.మరోవైపు, మెదక్ జిల్లాలో రూ.192 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. రూ.52.76 కోట్లతో మెదక్ నియోజకవర్గంలో వివిధ గిరిజన గ్రామాలను కలుపుతూ రోడ్ల నిర్మాణం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రూ.5 కోట్లతో ఇందిరా మహిళా శక్తి భవన్ నిర్మాణం చేపడుతున్నారు.మెదక్ జిల్లా స్వయం సహాయక గ్రూప్ మహిళలకు రూ.100 కోట్ల బ్యాంక్ లింకేజీ చెక్ అందజేశారు. రూ.35 కోట్లతో ఏడుపాయల వద్ద రోడ్డు విస్తరణ, డివైడర్ నిర్మాణం, హైమాస్ట్ లైట్స్ ఏర్పాటు చేయనున్నట్లు సీఎం రేవంత్ తెలిపారు.

# నేడు సీఎం రేవంత్‌తో సినీ ప్రముఖుల భేటీ

- నేడు ఉదయం 10 గంటలకు కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమావేశం
- టాలీవుడ్ నుంచి హాజరుకానున్న చిరంజీవి, వెంకటేష్, అల్లు అరవింద్, పలువురు నిర్మాతలు, దర్శకులు
- ప్రభుత్వం నుంచి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి, ఉత్తమ్, దామోదర రాజనర్సింహ హాజరుకానున్నరు

**హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:**



టాలీవుడ్ స్టార్ హీరో అల్లు అర్జున్ అరెస్టు వ్యవహారం, సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనపై తెలంగాణలో రాజకీయ దుమారం రేగిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో, సినీ పరిశ్రమ, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండాలని ప్రముఖ నిర్మాత, టీఎఫ్ డీసీ ఛైర్మన్ దిల్ రాజు వ్యాఖ్యానించారు. గురువారం సీఎం రేవంత్ రెడ్డితో పలువురు సినీ ప్రముఖులతో కలిసి భేటీ కావాలని దిల్ రాజు ప్రకటించారు. అయితే.. ఈ సమావేశం గురువారం ఉదయం 10 గంటలకు కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో జరగనుంది. ఈ భేటీలో టాలీవుడ్ నుంచి ప్రముఖ నటులు, నిర్మాతలు, దర్శకులు హాజరుకానున్నారు.సినీ పరిశ్రమకు సంబంధించిన సమస్యలను సమీక్షించుకునే ఈ సమావేశంలో టాలీవుడ్ ప్రముఖులు చిరంజీవి, వెంకటేష్, అల్లు అరవింద్, పలువురు ప్రముఖ నిర్మాతలు, దర్శకులు పాల్గొననున్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ పక్షం నుంచి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ

మిగతా 2లో



# రాజ్యాంగ బద్ధ సంస్థలను అవహేళన చేస్తూ మాట్లాడుతున్నారు

- నమ్మిన సిద్ధాంతం కోసం వాజపేయి ఎక్కడ రాజీ పడలేదు
- ఐక్యరాజ్య సభలో హిందీలో మాట్లాడిన తొలి భారత ప్రభుత్వ ప్రతినిధి వాజపేయి
- విదేశాల్లో భారత దేశాన్ని కించ పరిచే విధంగా అవహేళన చేసే విధంగా రాహుల్ గాంధీ మాట్లాడుతున్నారు : కిషన్ రెడ్డి

**హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:**

నమ్మిన సిద్ధాంతం కోసం వాజపేయి ఎక్కడ రాజీ పడలేదన్నారు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వాజపేయి విదేశాంగ మంత్రి అయ్యే వరకు.. పాస్ పోర్ట్ రావాలంటే రెండు మూడేళ్లు పట్టేదన్నారు. ఐక్యరాజ్య సభలో హిందీలో మాట్లాడిన తొలి భారత ప్రభుత్వ ప్రతినిధి వాజపేయి అని ఆయన వ్యాఖ్యానించారు. విదేశాల్లో భారత దేశాన్ని కించ పరిచే విధంగా అవహేళన చేసే విధంగా రాహుల్ గాంధీ మాట్లాడుతున్నారని, రాజ్యాంగ బద్ధ సంస్థలను అవహేళన చేస్తూ మాట్లాడుతున్నారన్నారు. ప్రతిపక్ష నాయకుడిగా విదేశాలకు వెళ్ళిన వాజ్ పేయ్.. దేశ ప్రతిష్టను పెంచే విధంగా

మిగతా 2లో

# ఫార్ములా ఈ కార్ రేసు కేసులో కీలక పరిణామం

**హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:**

ఫార్ములా ఈ రేసు కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఏసీబీ ) అధికారులకు హైకోర్టు ఉత్తర్వులు అందాయి. దీంతో ఫిర్యాదుదారుడు దానకిషోర్‌ను ఏడు గంటలపాటు ఏసీబీ ప్రశ్నించి.. స్టేట్ మెంట్ నమోదు చేసింది. ఇక.. స్టేట్ మెంట్ ఆధారంగా మాజీ మంత్రి కేటీఆర్‌ను విచారణకు పిలిచే అవకాశాలు కనిపిస్తున్నాయి.

దానకిషోర్ స్టేట్ మెంట్ ఆధారంగా ఏసీబీ ఈ కేసులో విచారణ మొదలుపెట్టనుంది. త్వరలో కేటీఆర్ అరవింద్ కుమార్‌లకు నోటీసులు జారీ చేయనుంది. దానకిషోర్ స్టేట్ మెంట్ ఆధారంగానే ఈ ఇద్దరినీ ప్రశ్నించే అవకాశం ఉంది. అలాగే ఆయన నుంచి తీసుకున్నన్న డాక్యుమెంట్లను వాళ్ల ముందు ఉంచే అవకాశం ఉంది. ఇక ఈ వ్యవహారంలో ఇప్పటికే దానకిషోర్ తెలంగాణ ప్రభుత్వానికి వివరణ ఇచ్చారు. అప్పటి మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకే.. హెచ్ఎండీఏ నుంచి డబ్బు బదిలీ అయినట్లు ప్రభుత్వానికి తెలిపారాయన.



**ఏ1గా కేటీఆర్**

ఫార్ములా ఈ కార్ రేసింగ్ వ్యవహారంలో మాజీ

మిగతా 2లో

# సినీ పరిశ్రమను బోనులో నిలబెట్టే ప్రయత్నమిది

- భాజపా ఎంపీ ఈటల రాజేందర్

**హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:**

సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాటలో గాయపడి కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుడు శ్రీతేజ్‌ను మంగళవారం పలువురు ప్రజాప్రతినిధులు వేర్వేరుగా పరామర్శించారు. భాజపా ఎంపీలు ఈటల రాజేందర్, డీకే అరుణ, ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి పరామర్శించారు. సీపీఐ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.. తమ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఈటీ నరసింహ తదితరులతో కలిసి ఆసుపత్రికి వచ్చారు. సీపీఎం మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కూడా పరామర్శించారు. అందరూ బాలుడి ఆరోగ్య పరిస్థితుల గురించి తండ్రి భాస్కర్‌ను, వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల విలేకరులతో మాట్లాడుతూ.. ''సీఎం రేవంత్‌రెడ్డి సినిమా పరిశ్రమ మొత్తాన్ని బోనులో నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఎవరి నిర్లక్ష్యమైనా నిండు ప్రాణం పోవడం అత్యంత బాధాకరం. బాధిత కుటుంబాన్ని సంపూర్ణంగా ఆదుకోవాలని అల్లు అర్జున్‌ను కోరుతున్నా. మళ్లీ ఇలాంటివి జరగకుండా ప్రభుత్వం నియంత్రణ





చర్యలు చేపట్టాలి తప్ప, విచారణ పేరిట పిలిపించి స్టేషన్లో కూర్చోబెట్టడం మంచిది కాదు'' అని పేర్కొన్నారు. డీకే అరుణ మాట్లాడుతూ.. ఈ దుర్ఘటనను రాజకీయం చేయడం మానుకోవాలని, లేనిపక్షంలో సినీ పరిశ్రమపై ప్రభుత్వ వేధింపులుగానే భావించాల్సి వస్తుందన్నారు. థియేటర్ వద్ద తొక్కిసలాట ప్రభుత్వ అనాలోచిత చర్య వల్లే జరిగిందని ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి అన్నారు.

# శ్రీతేజ్ కుటుంబానికి రూ. 2 కోట్లు ఇస్తున్నాం

- సంధ్య థియేటర్ ఘటనలో గాయపడ్డ శ్రీతేజ్ ను పరామర్శించిన అల్లు అరవింద్, దిల్ రాజు, సుకుమార్
- శ్రీతేజ్ కోలుకుంటున్నాడన్న అల్లు అరవింద్
- రూ. 2 కోట్ల చెక్కులను దిల్ రాజుకు అందించిన అల్లు అరవింద్

**హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:**



సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో రేవతి అనే మహిళ మృతి చెందిన సంగతి తెలిసిందే. తీవ్రంగా గాయపడిన ఆమె కుమారుడు శ్రీతేజ్ కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బాధిత కుటుంబానికి 'పుష్ప2' టీమ్ భారీగా పరిహారాన్ని చెల్లించేందుకు ముందుకు వచ్చింది. శ్రీతేజ్ ను చూసేందుకు అల్లు అరవింద్, దిల్ రాజు, సుకుమార్ కిమ్స్ ఆసుపత్రికి వెళ్లారు. శ్రీతేజ్ ను, ఆయన తండ్రిని పరామర్శించారు. అనంతరం అల్లు అరవింద్ మీడియాతో మాట్లాడుతూ... శ్రీతేజ్ కుటుంబానికి రూ. 2 కోట్ల పరిహారం ఇస్తున్నట్టు ప్రకటించారు. అల్లు అర్జున్ తరపున రూ. కోటి, 'పుష్ప2' నిర్మాతలు, దర్శకుడు సుకుమార్ చెరో రూ. 50 లక్షలు ఇచ్చారని తెలిపారు. శ్రీతేజ్ ఇప్పుడు కోలుకుంటున్నాడని... ఆయనకు వెంటిలేటర్ తీసేశారని వెల్లడించారు. రూ. 2 కోట్లకు చెందిన చెక్కులను దిల్ రాజుకు అందజేశారు.

# మహిళలను మోసం చేసిన సర్కార్ కాంగ్రెస్ పార్టీ

- మెదక్ చర్చి వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రార్థనలు చేశాను
- క్రైస్తవ సోదరులకు బీఆర్ఎస్ పార్టీకి పేగు సంబంధం ఉంది
- తెలంగాణ పోరాటంలో ప్రతి ఒక్క చర్చిలో ప్రార్థనలు జరిగాయి : ఎమ్మెల్సీ కవిత



**హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:**

మెదక్ చర్చిలో ఎమ్మెల్సీ కవిత ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. మెదక్ చర్చి వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రార్థనలు చేశానని, క్రైస్తవ సోదరులకు బీఆర్ఎస్ పార్టీకి పేగు సంబంధం ఉందన్నారు కవిత. తెలంగాణ పోరాటంలో ప్రతి ఒక్క చర్చిలో ప్రార్థనలు జరిగాయని, మెదక్ జిల్లా కల సాకారం అయిందంటే కారణం కేసీఆర్ అని ఆమె వ్యాఖ్యానించారు. మెడికల్ కాలేజీ, కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయాలు మెదక్‌కి వచ్చాయని, అమ్మగారి ఊరు కాబట్టి మెదక్ కి రావాలని ఉంటుందన్నారు కవిత. తెలంగాణ ఏర్పడ్డ తర్వాత గోదావరి జలాలతో సింగూరు నింపి మెదక్ జిల్లాకి నీళ్లు తెచ్చారని, కాళేశ్వరం పనులు మెదక్ జిల్లాలో సగంలోనే నిలిచిపోయాయన్నారు ఎమ్మెల్సీ కవిత. ప్యాకేజీ 19 కింద జిల్లాలో పనులు ఎక్కడికక్కడ ఆగిపోయాయని, కేసీఆర్ పై కోపంతో పనులు ఆపేయడం కరెక్ట్ కాదని ఆమె అన్నారు. ప్రభుత్వాలు మారినా పనులు ఆపడం సరైనది కాదని ఆమె వ్యాఖ్యానించారు. కాళేశ్వరం కాలువ పనులను అపొద్దని మేము కోరుతున్నామని, సీఎం

మిగతా 2లో

# నేడు సీఎం రేవంత్‌తో సినీ ప్రముఖుల భేటీ

మొదటి పేజీ తరువాయి



తదితరులు పాల్గొననున్నారు. సినీ పరిశ్రమకు సంబంధించిన వివిధ సమస్యలపై చర్చ జరగనుంది. పన్నుల విధానం, ఫిల్మ్ ఛాంబర్ ఫీల్, పరిశ్రమకు ఇన్‌సెంటివ్స్ ఇవ్వడం, సౌకర్యాల అభివృద్ధి, అలాగే ఇతర అనేక అంశాలు ఉంటాయని సమాచారం. ఈ చర్చలు, టాలీవుడ్ పరిశ్రమ అభివృద్ధికి దోహదం చేస్తాయనే ఆశయంతో జరుగుతున్నాయి. ఈ భేటీ సినిమా పరిశ్రమకు కావాల్సిన ప్రాధాన్యతను కేటాయించడమే కాక, సమర్థవంతమైన పరిష్కారాలపై పునరాలోచన చేసే అవకాశం కూడా కల్పించనుందని భావిస్తున్నారు.

# వేగంగా అభివృద్ధి చెందుతోన్న రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటిగా నిలుస్తుంది

○ భట్టి విక్రమార్క

**హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:**



హరిత ఇంధనానికి పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడానికి, జాతీయ స్థాయిలో పెట్టుకున్న లక్ష్యాన్ని అందుకోడానికి తెలంగాణ ప్రభుత్వం ఒక కొత్త క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ విధానాన్ని ప్రతిపాదించిందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. 2030 నాటికి స్వచ్ఛమైన, స్థిరమైన 20 వేల మెగావాట్ల పునరుత్పాదక ఇంధనాన్ని ఉత్పత్తి చేయాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు. దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటిగా నిలుస్తుందన్నారు.రాష్ట్రంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలతో తెలంగాణ గరిష్ఠ విద్యుత్ డిమాండ్ భారీగా పెరుగుతుందన్నారు. 202324లో 15,623 మెగావాట్లు, 202728లో 20,968 మెగావాట్లు, 203435లో 31,809 మెగావాట్లకు పెరుగుతుందని అంచనా వేస్తున్నామన్నారు. తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ 2024పై వచ్చే నెల 3న హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ లో వాటాదారుల సమావేశం నిర్వహిస్తున్నామని భట్టి తెలిపారు.

# బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డికి పోలీసుల నోటీసులు

**హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:**




బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి మాసబ్ టాంక్ పోలీసులు నోటీసులు జారీ చేశారు. 2024, డిసెంబర్ 27వ తేదీ ఉదయం 10 గంటలకు విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. కాగా, కాంగ్రెస్ ప్రభుత్వం తన ఫోన్ ట్యాపింగ్ చేస్తోందని ఫిర్యాదు చేసేందుకు కౌశిక్ రెడ్డి బంజారాహిల్స్ పోలీస్ స్టేషకు వెళ్లారు. ఆ సమయంలో బంజారాహిల్స్ సీఐ బయటకు వెళ్తుండగా కౌశిక్ రెడ్డితో పాటు ఆయన అనుచరులు సీఐని అడ్డగించి తమ ఫిర్యాదులో తీసుకోవాలని బలవంతం చేశారు.ఈ ఘటనపై బంజారాహిల్స్ సీఐ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఐ ఫిర్యాదు మేరకు పాడి కౌశిక్ రెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేసి అరెస్ట్ చేసింది. ఈ అరెసెట్ పై కోర్టును ఆశ్రయించగా న్యాయస్థానం అతడికి బెయిల్ ఇచ్చింది. అయితే కౌశిక్ రెడ్డి బెయిల్ నిబంధనలు ఉల్లంఘించారని ఈ కేసు దర్యాప్తు చేస్తోన్న మాసబ్ ట్యాంక్ పోలీసులు బుధవారం (డిసెంబర్ 25) కౌశిక్ రెడ్డికి నోటీసులు జారీ చేశారు. డిసెంబర్ 27వ తేదీ విచారణకు హాజరు కావాలని ఆదేశించారు.




# సంధ్య థియేటర్ ఘటనపై నెటిజన్లకు హైదరాబాద్ పోలీసుల హెచ్చరిక

**హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:**

సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన విషయంలో తప్పుడు ప్రచారం జరుగుతుందని పోలీసులు గుర్తించారు. దీంతో వారు అధికారికంగా ఒక హెచ్చరిక చేశారు. పుష్ప2 సినిమా ప్రీమియర్ సమయంలో రేవతి మరణం గురించి ఎవరైనా సోషల్ మీడియాలో తప్పుడు సమాచారం, ప్రజలను అపోహలకు గురి చేసేలా వీడియోలు పోస్టు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హైదరాబాద్ సిటీ పోలీసులు తెలిపారు. అల్లు అర్జున్ రాకముందే థియేటర్ వద్ద తొక్కిసలాట జరిగినట్టుగా కొందరు తప్పుడు వీడియోలతో పోస్టులు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని వారు తెలిపారు. ఈ అంశంపై వారు ఇలా చెప్పుకొచ్చారు ' ఈ ఘటనపై విచారణ క్రమంలో తెలిసిన నిజాలను వీడియో రూపంలో పోలీసు శాఖ ఇప్పటికే ప్రజల ముందు ఉంచింది. అయినా, కొందరు ప్రజలను తప్పుదోవ పట్టించేలా, అల్లు అర్జున్ రాకముందే తొక్కిసలాట జరిగినట్టు క్రియేట్ చేసిన కొన్ని వీడియోలను సోషల్ మీడియాలో ఉద్దేశపూర్వకంగా పోస్టులు చేస్తున్నారు. ఈ విషయం మా దృష్టికి వచ్చింది. కేసు విచారణ జరుగుతున్న సమయంలో ఇలాంటి ఉద్దేశపూర్వక తప్పుడు ప్రచారాలు చేస్తే.. వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం.ఈ విషయంలో పోలీసు శాఖ కీర్తిని తక్కువ చేసేలా తప్పుడు ప్రచారం చేస్తే సీరియస్‌గా పరిగణిస్తాం. ఒక అమాయకురాలు మరణం, ఒక పిల్లవాడి ప్రాణానికి ప్రమాదం సంభవించిన ఈ కేసులో పోలీసు శాఖ ఎంతో నిబద్ధతతో విచారణ జరుపుతోంది. దానిని ప్రశ్నించేలా అసత్య ప్రచారాలు, అభూతకల్పనలతో సోషల్ మీడియా ద్వారా ఎవరైనా ప్రచారం చేస్తే సహించేది లేదు. ఈ ఘటనకు సంబంధించి ఏ పౌరుడి దగ్గరైనా ఆధారాలు, అదనపు సమాచారం ఉంటే పోలీసు శాఖకు అందించవచ్చు. కానీ, సొంత వ్యాఖ్యానాలు చేయవద్దని పోలీసు శాఖ తరపున విజ్ఞప్తి చేస్తున్నాం. సోషల్ మీడియాలో జరిగే తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాం.' అని హైదరాబాద్ సిటీ పోలీసులు తెలిపారు.

# దేశ సత్తాను ప్రపంచానికి చాటిన వాజ్ పేయిూ

**హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:**




సైనిక, రక్షణ రంగాల్లో భారత్ సత్తాను ప్రపంచానికి చాటి చెప్పడంతోపాటు ప్రజాస్వామ్య విలువలను కాపాడటమే లక్ష్యంగా మాజీ ప్రధాని, భారతరత్న వాజ్‌పేయిూ నిరంతరం పనిచేశారని భాజపా నేత, ఎంపీ అనురాగ్‌సింగ్ ఠాకూర్ స్పష్టంచేశారు. వాజ్‌పేయిూ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా బుధవారం హైదరాబాదులోని నల్లకుంట ఫీవర్ ఆసుపత్రిలో, బసవ తారకం క్యాన్సర్ ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ట్యాంక్‌బండ్‌పై అంబేడ్కర్ విగ్రహం నుంచి భాజపా రాష్ట్ర కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. హైదరాబాద్‌లోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనురాగ్‌సింగ్ ఠాకూర్ హాజరయ్యారు భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు కె.లక్ష్మణ్, ఎంపీలు ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, భాజపా నేత రాంచందర్‌రావు తదితరులతో కలిసి వాజ్‌పేయిూకి ఆయన నివాళి అర్పించారు. అనంతరం అనురాగ్‌సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ… ‘‘వాజ్‌పేయిూ గొప్ప వ్యక్తిత్వంతో పార్టీలకతీతంగా అందరి గౌరవం పొందారు. కార్గిల్ యుద్ధాన్ని ఆపాలంటూ అమెరికా ఒత్తిడి చేసినప్పటికీ ఏమాత్రం లెక్కచేయలేదు. జైజవాన్, జైకిసాన్, జై విజ్ఞాన్ నినాదంతో ముందుకెళ్లారు. నేటి టెలికాం టెక్నాలజీ వాజ్‌పేయిూ చలవే. దీన్ని ఉమ్మడి ఏపీలో చంద్రబాబునాయుడు కొనసాగించారు. తెలంగాణలో వాజ్‌పేయిూ వెళ్లిన ప్రతిచోటా, పీఎంజీఎస్‌వై రోడ్లు వేసిన ప్రతి గ్రామంలోనూ కార్యక్రమాలు నిర్వహించాలి. వాజ్‌పేయిూ కలలను ప్రధాని మోదీ ముందుకు తీసుకెళ్తున్నారు’’ అని తెలిపారు.

**వ్యవస్థల్ని అవహేళన చేస్తున్న రాహుల్: కిషన్‌రెడ్డి**

లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న రాహుల్‌గాంధీ రాజ్యాంగ వ్యవస్థలను అవహేళన చేస్తున్నారని, విదేశాలకు వెళ్లి భారత్‌పై విషం కక్కుతూ దేశానికి చెడ్డపేరు వచ్చేలా ప్రవర్తిస్తున్నారని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి ఆరోపించారు. అనంతరం భాజపా ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు కె.లక్ష్మణ్ మాట్లాడుతూ… రాజకీయాల్లో నూతన ఒరవడిని సృష్టించిన ఆదర్శ నేతగా వాజ్‌పేయిని అభివర్ణించారు.

## కాంగ్రెస్‌కు అంబేడ్కర్ గురించి మాట్లాడే అర్హతే లేదు: సంజయ్

**రాష్ట్ర కాంగ్రెస్ నేతలకు అంబేడ్కర్ గురించి మాట్లాడే అర్హతే లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టంచేశారు. బుధవారం భాజపా రాష్ట్ర కార్యాలయంలో రక్తదాన శిబిరాన్ని కిషన్‌రెడ్డి, కె.లక్ష్మణ్‌లతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం సంజయ్ మాట్లాడుతూ… “ఎన్టీఆర్‌మార్గ్‌లో ఉన్న అంబేడ్కర్ విగ్రహం వద్దకు సీఎం హోదాలో రేవంత్‌రెడ్డి ఒక్కసారి కూడా వెళ్లలేదు. రాజ్యాంగ నిర్మాత చరిత్రను తెలిపే గదులకు తాళాలు వేశారు. సినీ నటుడు అల్లు అర్జున్ ఉదంతం వెనుక చాలా అనుమానాలు కలుగుతున్నాయి” అని అన్నారు.**

# ఫార్ములాఈ కార్ రేసు కేసులో కీలక పరిణామం

మొదటి పేజీ తరువాయి



మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ఇప్పటికే కేసు నమోదైంది. ఏ1గా కేటీఆర్, ఏ2గా ఐఏఎస్ అర్వింద్‌కుమార్, ఏ3గా హెచ్ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిపై తెలంగాణ ఏసీబీ కేసు నమోదు చేసింది. ఫార్ములాఈ కార్ రేసు వ్యవహారంలో మాజీ మంత్రి కేటీఆర్‌పై విచారణ జరిపేందుకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతి ఇవ్వడంతో తదుపరి చర్యలకు ప్రభుత్వం ఉపక్రమించింది. అందులో భాగంగా ఈ వ్యవహారంపై విచారణ చేపట్టాల్సిందిగా అవినీతి నిరోధక శాఖ(ACB)కు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్) శాంతికుమారి లేఖ రాశారు.

ఫార్ములా రేసు పూర్వాపరాలు, అనుమతి లేకుండానే హెచ్ఎండీఏ ఒప్పందం చేసుకోవడం, ఆర్‌బీఐ అనుమతి లేకుండా రూ.46 కోట్ల మేర విదేశీ కరెన్సీ చెల్లించడం వంటి వ్యవహారాలపై పురపాలకశాఖ ముఖ్యకార్యదర్శి దానకిషోర్‌కు ఫిర్యాదు మేరకు ఏసీబీ ఇప్పటికే కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఇందులో కేటీఆర్‌తోపాటు పురపాలకశాఖ అప్పటి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్‌కుమార్‌ను, చీఫ్ ఇంజినీర్‌ను బాధ్యులుగా పేర్కొన్నారు.

**ప్రధాన అభియోగం ఇదే..**

ఫార్ములాఈ ఆపరేషన్స్, ఎస్ నెక్స్ట్ జెన్, పురపాలక శాఖల మధ్య 9, 10, 11, 12వ సీజన్ల కార్ రేస్‌లు నిర్వహించేలా ఒప్పందం కుదిరింది. 2023 ఫిబ్రవరి 10, 11 తేదీల్లో నెక్లెస్‌రోడ్డులో తొమ్మిదో సీజన్ రేసింగ్ నిర్వహించారు. ‘‘అప్పటి మంత్రి కేటీఆర్ ఆమోదంతోనే ఒప్పందం కుదిరింది. శాఖాధిపతిగా ఎంవోయూ చేశా’’ అని ఒప్పందంపై ఐఏఎస్ అర్వింద్ కుమార్ సీఎస్‌కు సమాధానమిచ్చారు. ఈ రేసు నిర్వహించిన విదేశీ సంస్థకు హెచ్ఎండీఏ బోర్డు, ఆర్థిక శాఖ, ఆర్బీఐల అనుమతి తీసుకోకుండానే నేరుగా రూ.55 కోట్లు చెల్లించడం వివాదాస్పదంగా మారింది. ముఖ్యంగా రూ.46 కోట్ల వరకు డాలర్ల రూపంలో చెల్లించారనేది ప్రధాన అభియోగం.

**నెక్స్ట్ ఏంటంటే..**

ఈ వ్యవహారంతో సంబంధం ఉన్నట్లు భావించిన, అనుమానించిన వారందరికీ ఏసీబీ నోటీసులు ఇవ్వనుంది. వారిని విచారించి, వాంగ్మూలాలను నమోదు చేస్తుంది. అధికార దుర్వినియోగం జరిగినట్లు తేలితే సంబంధిత ఆధారాలను సేకరిస్తుంది. ముఖ్యంగా ఇందులో నిధుల మళ్లింపు కోణం ఏమైనా ఉందా…? అనే అంశంపై ఎక్కువ దృష్టి సారించనుంది. ఫార్ములా సంస్థకు చెల్లించిన రూ.55 కోట్లు ఎక్కడెక్కడి నుంచి చివరికి ఎవరి ఖాతాలోకి వెళ్లాయనే కోణంలోనూ పరిశీలించే అవకాశముంది. అధికార దుర్వినియోగంపై ప్రాథమిక ఆధారాలు లభిస్తే… అందుకు బాధ్యులైన వారి అరెస్టు తప్పకపోవచ్చు. అదే జరిగితే ఆ వ్యవహారం సంచలనాత్మకంగా మారడం ఖాయం.



# మహిళలను మోసం చేసిన సర్కార్ కాంగ్రెస్ పార్టీ

మొదటి పేజీ తరువాయి

జిల్లాకి వస్తున్నారంటే ఆడబిడ్డగా మాకేమైన వరాలు ఇస్తాడేమో అనుకున్నామన్నారు. నెలకు 2500, తులం బంగారం ఇస్తాడేమో అని మహిళలు అనుకున్నారు..కానీ ఏమీ లేదని ఆమె అన్నారు. పింఛన్ 4 వేలు ఇస్తామన్నారు..ప్రతి 18 ఏళ్ల ఆడపిల్లకు స్కూటీ ఇస్తామన్నారు.. మహిళలను మోసం చేసిన సర్కార్ కాంగ్రెస్ పార్టీ అని కవిత ఆరోపించారు. కేసీఆర్ కిట్లు అడబిడ్డలకు ఇస్తలేరని ఆమె మండిపడ్డారు.

అంతేకాకుండా..’కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 40 శాతం నేరాలు పెరిగాయి.. కిడ్నాప్ కేసులు ఎక్కువయ్యాయి.. మహిళల భద్రతపై సీఎంకి సోయి లేదు.. రైతులకు రైతు బంధు లేదు.. సంక్రాంతికి ఇస్తామన్న రైతు బంధు కచ్చితంగా ఇవ్వాలి.. చిన్న స్థాయి ఉద్యోగులకు రైతు బంధు ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నారు.. అన్ని రకాల వరికి బోనస్ ఇస్తామని సన్న వడ్లకే అని మాట మార్చారు.. మొక్కజొన్న, సోయా, పత్తి, మిర్చి, పసుపు, చెరుకు, జొన్న రైతులకు మద్దతు ధర ఇస్తామని చెప్పి ఇవ్వలేదు.. మూతపడ్డ షుగర్ ఫ్యాక్టరీలను తెరిపిస్తామని చెప్పి ఇప్పటి వరకు ఏమి చేయలేదు.. కొత్త ప్రభుత్వంపై ఏడాది వరకు విమర్శలు చేయొద్దని మా నాయకుడు కేసీఆర్ చెప్పారు.. అందుకే ఏడాది ఆగినం..ఏడాది అయ్యాక ప్రశ్నిస్తున్నాం.. రేషన్ కార్డుల ఊసే లేదు.. ఆనాడు మాటల కోటలు దాటి ఈ రోజు అన్ని కోతలే పెడుతున్నారు.. మెదక్ కి వచ్చిపోయిన సీఎం రేవంత్ రెడ్డి షుగర్ ఫ్యాక్టరీ ఓపెన్ చేయాలి.. మహిళలకి ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలి’ అని ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యానించారు.


# రాజ్యాంగ బద్ధ సంస్థలను అవహేళన చేస్తూ మాట్లాడుతున్నారు

మొదటి పేజీ తరువాయి

మాట్లాడారని, ఈనాటి ప్రతిపక్ష నాయకుడికి, ఆనాటి ప్రతిపక్ష నాయకుడికి ఎంత తేడా ఉందో చూడండన్నారు. ఒక్క ఓటుతో ప్రభుత్వాన్ని తృణప్రాయంగా వదిలేసి ప్రజల మధ్యకు వెళ్ళారని, నైతిక విలువలతో కూడిన రాజకీయాలు వాజపేయి చేశారన్నారు కిషన్ రెడ్డి. స్వర్ణ చతుర్భుజి పేరుతో 75 వేల కోట్ల రూపాయలతో జాతీయ రహదారులు ప్రారంభించారన్నారు.అంతేకాకుండా..’అన్ని జిల్లా కేంద్రాలను జాతీయ రహదారులకు అటాచ్ చేసే విధంగా నేడు ప్రధాని మోడీ పనిచేస్తున్నారు. కిసాన్ క్రెడిట్ కార్డులు వ్యవస్థను ప్రవేశపెట్టిన గొప్ప వ్యక్తి వాజపేయి. వాల్మీకి అంబేద్కర్ అవాస్ యోజన పథకం.. హైద్రాబాద్ లోనే ప్రారంభించారు. కేసీఆర్ ఒక్క ఇంటికి కూడా భూమి పూజ చేయలేదు. వాజపేయి బహిరంగ సభలకు వాహనాలు పెట్టకపోయినా.. స్వచ్ఛందంగా ప్రజలు వచ్చేవారు.. వాజపేయి స్ఫూర్తితో ప్రధాని మోడీ పనిచేస్తున్నారు.. లక్షమంది యువకులను రాజకీయ నాయకులుగా తయారు చేయాలని మోడీ లక్ష్యంగా పెట్టుకున్నారు.. ఏడాది పాటు వచ్చే డిసెంబర్ 25 వరకు వాజ్‌పాయ్ శత జయంతి వేడుకలు కొనసాగుతాయి.. వాజపేయి వ్యక్తిత్వాన్ని ఈ తరానికి తెలియజేసే విధంగా పనిచేద్దాం’ అని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

**హనుమకొండ ,తెలంగాణ ముచ్చట్లు:**



హనుమకొండ పరిధిలోని ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ ఫస్టియర్ చదువుతున్న ఓ విద్యార్థిని మంగళవారం ఆ కాలేజీ హాస్టల్‌లో ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు, మృతురాలి బంధువుల కథనం ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం రాంధన్ తండాకు చెందిన గుగులోతు శ్రీదేవి(16) నగరంలోని డబ్బాల్ జంక్షన్ వద్ద గల ఏకశిలా గర్ల్స్ క్యాంపస్‌లో ఇంటర్ (ఎంపీసీ) ఫస్టియర్ చదువుతోంది. మంగళవారం రాత్రి 9 గంటలకు కాలేజీ హాస్టల్‌లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. గమనించిన తోటి విద్యార్థులు కాలేజీ నిర్వాహకులకు చెప్పగా వెంటనే చికిత్స నిమిత్తం ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. సదరు విద్యార్థి శ్రీదేవి కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ కారణంగానే హాస్టల్ గదిలో ఉరివేసుకుందని చెప్పారు.

**విద్యార్థి సంఘాల ఆందోళన..**

శ్రీదేవి ఆత్మహత్య చేసుకున్న విషయం తెలుసుకున్న విద్యార్థి సంఘాల నాయకులు, బంధువులు రాత్రి కాలేజీ వద్దకు భారీగా చేరుకున్నారు. మృతదేహంతో కాలేజీ ఎదుట బైఠాయించారు. శ్రీదేవి మృతికి కళాశాల యాజమాన్యమే కారణమని ఆరోపించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. అర్ధరాత్రి వరకు ఆందోళన కొనసాగింది.



# తెలంగాణాలో ప్రజాపాలన భేష్ పొన్నంకు రాహుల్ గాంధీ లేఖ

**హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:**

తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రాసిన లేఖపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. ఇందిరమ్మ రాజ్యంలో రాహుల్ గాంధీ మార్గదర్శకత్వంలో మరింత ముందుకు వెళ్తామని పేర్కొంటూ మంత్రి పొన్నం.. రాహుల్ గాంధీకి లేఖ రాశారు. రాహుల్ నాయకత్వంలో ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా.. తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేరుస్తూ విజయవంతంగా ముందుకు వెళ్తున్నట్లు లేఖలో ప్రస్తావించారు.పొన్నం ప్రభాకర్ రాసిన లేఖకు స్పందిస్తూ.. రాహుల్ గాంధీ తిరిగి లేఖ రాశారు. హామీలను నెరవేర్చే దిశగా ముందుకు సాగుతోన్న తెలంగాణ ప్రభుత్వానికి అభినందనలు తెలియజేశారు. రవాణా, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ చేపట్టిన కార్యక్రమాలను తాను అభినందిస్తున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని.. ప్రజాప్రభుత్వంలో ఉత్తమ పనితీరు ఇలాగే కొనసాగాలని ఆకాంక్షిస్తున్నట్లు లేఖలో పేర్కొన్నారు.

# దేశం గర్వించదగ్గ గొప్ప నేత

**హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:**




దేశం గర్వించదగ్గ గొప్ప నాయకుల్లో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి ముఖ్యులని బీజేపీ రాజ్యసభ సభ్యుడు సుధాన్షు త్రివేది కొనియాడారు. వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని మంగళవారం హైదరాబాద్‌లో అటల్ బిహారీ వాజ్‌పేయి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్మారకోపన్యాసంలో త్రివేది ప్రసంగించారు. దేశ చరిత్రలో ఇప్పటివరకు నాయకులుగా పుట్టి ప్రధాని పగ్గాలు చేపట్టింది ఇద్దరేనని.. వారిలో వాజ్‌పేయి అయితే మరొకరు నరేంద్ర మోదీ అన్నారు. వాజ్‌పేయి ఆలోచలను ప్రధాని మోదీ అనుసరిస్తున్నారని త్రివేది చెప్పారు. దేశంలో మౌలికవసతుల కల్పనకు వాజ్‌పేయి బీజం వేస్తే దాన్ని మోదీ వటవృక్షం చేశారన్నారు. విద్యతోపాటు, నైపుణ్యం, డిజిటల్ విద్య, డిజిటల్ ఎకానమీ వరకు అన్నింటినీ గ్రామాల చెంతకు చేర్చారని ప్రశంసించారు. నాటి వాజ్‌పేయి ప్రభుత్వం దేశ అణ్వస్త్ర సామర్థ్యాన్ని ప్రపంచానికి పరిచయం చేస్తే ప్రస్తుతం మోదీ సర్కారు అణ్వాయుధాలను భూమ్యాకాశాల నుంచి ప్రయోగించే సామర్థ్యానికి తీసుకెళ్లిందని గుర్తుచేశారు. అందరినీ మెప్పించిన నేత వాజ్‌పేయి: కిషన్‌రెడ్డి అనంతరం కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్‌పాయ్ పేరు కాదని, ఒక చరిత్ర అని అన్నారు. దేశ ప్రధానిగా, కేంద్రమంత్రిగా, ప్రతిపక్ష నాయకుడిగా, పార్టీ అధినేతగా వేలెత్తి చూపించలేని పనితీరుతో అందరినీ మెప్పించారన్నారు. చివరి శ్వాస వరకు జాతీయ వాదానికి, నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడిన వ్యక్తి అని కొనియాడారు. అటల్‌జీ స్ఫూర్తితో ముందుకు వెళ్తున్నామన్నారు. మాజీ గవర్నర్ సీహెచ్ విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ వాజ్‌పేయిని ప్రజలు దేశానికి ఒక కాంతిరేఖగా గుండెల్లో దాచుకున్నారన్నారు. అలాంటి వ్యక్తి పాలనలో పనిచేసే అవకాశం లభించిందని గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎంపీలు రఘునందన్‌రావు, ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు, వాజ్‌పేయి ఫౌండేషన్ చైర్మన్ సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# సాగు రైతుకే 'భరోసా'!

**హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:**

రాష్ట్రంలో సాగులో ఉన్న భూములకు మాత్రమే పెట్టుబడి సాయం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఖరీఫ్, రబీ సీజన్లలో రైతులు సాగు చేసిన భూమిని శాస్త్రీయ పద్ధతిలో లెక్కగట్టి తదనుగుణంగా 'రైతు భరోసా' మొత్తాన్ని రైతుల ఖాతాల్లో జమ చేయనుంది. రైతులు భూమిని సాగు చేశారో లేదో తెలుసుకునేందుకు ప్రతి సీజన్‌లో శాటిలైట్ సర్వే చేయాలని కూడా నిర్ణయించింది. ఇందుకోసం నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (ఎన్ఆర్ఎస్‌సీ) సహకారాన్ని తీసుకోనుంది. అదే సమయంలో సహాయ వ్యవసాయ అధికారుల (ఏఏఓలు)తో క్షేత్ర స్థాయిలో పంటల లెక్కలు సేకరించనుంది.

ఎన్ఆర్ఎస్‌సీ సాంతికేతిక పరిజ్ఞానంతో ఏ రైతు ఎంత భూమిలో ఏ పంట సాగు చేశాడనే వివరాలను తీసుకుని.. ఏఏఓలు ఇచ్చే నివేదికలతో సరిపోల్చుకొని రైతు భరోసాను జమ చేయాలనే అభిప్రాయంతో ఉన్నట్టు తెలిసింది. తద్వారా సాగు చేసే భూమికే పెట్టుబడి సాయం అందించడంతోపాటు రైతులను వ్యవసాయం దిశగా ప్రోత్సహించినట్టు అవుతుందని భావిస్తున్నట్టు సమాచారం. దీని ప్రకారం రైతులకు ఖరీఫ్ (వానకాలం)లో వచ్చే పెట్టుబడి సాయానికి, రబీ (యాసంగి)లో అందే సాయానికి మధ్య కూడా తేడా ఉండే అవకాశం ఉంది. రాష్ట్రంలో రబీలో సాగు విస్తీర్ణం తక్కువగా ఉంటుండటమే దీనికి కారణం.

**ఏడెకరాల సీలింగ్?**

ఇక ఒక రైతుకు గరిష్టంగా ఎన్ని ఎకరాల వరకు రైతుభరోసా పెట్టుబడి సాయం ఇవ్వాలనే విషయంలో మంత్రివర్గ సమావేశంలో స్పష్టత రానుంది. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద ఐదెకరాల్లోపు భూమి ఉన్న రైతులకు మాత్రమే కేంద్ర ప్రభుత్వ పెట్టుబడి సాయం అందుతున్న నేపథ్యంలో... రాష్ట్ర పథకంలోనూ భూమికి సీలింగ్ విధించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలోని మంత్రివర్గ ఉపసంఘం సిఫార్సు చేసినట్లు సమాచారం.

పదెకరాలలోపు భూమికి మాత్రమే రైతు భరోసా ఇవ్వాలని తొలుత అభిప్రాయం వ్యక్తమైనా.. మధ్యే మార్గంగా ఏడెకరాల సీలింగ్‌ను అమలు చేయాలని ప్రాథమికంగా నిర్ణయానికి వచ్చినట్టు తెలిసింది. పీఎం కిసాన్ పథకంలో ఐదెకరాల కంటే ఎక్కువ భూమి ఉన్న రైతుకు పెట్టుబడి సాయం అందదు. రాష్ట్ర ప్రభుత్వం అలా కాకుండా ఎంత భూమి ఉన్నా గరిష్టంగా ఏడెకరాలకు రైతు భరోసా సాయం అందించాలని భావిస్తున్నట్టు సమాచారం.

**ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, పలు వర్గాలకు కోత!**

పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద కేంద్రం ఇచ్చే పెట్టుబడి సాయానికి కఠిన నిబంధనలు అమలవుతున్నాయి. అందులో ఒకటి ఆదాయ పరిమితి. ఆదాయపన్ను చెల్లించే వ్యాపారులు, కార్పొరేట్ ఉద్యోగుల తోపాటు ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులను పీఎం కిసాన్ సమ్మాన్‌నిధి నుంచి మినహాయించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంక్రాంతి నుంచి తీసుకురానున్న రైతుభరోసాలో కూడా ఇదే విధానాన్ని అమలు చేయనున్నట్టు తెలిసింది.



### మార్గదర్శకాల రూపకల్పన దాదాపు పూర్తి

**రైతులకు ఆరేళ్లుగా అందుతున్న పెట్టుబడి సాయం 'రైతుబంధు' స్థానంలో... కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొస్తున్న 'రైతు భరోసా' పథకానికి మార్గదర్శకాల రూపకల్పన దాదాపు పూర్తయింది. కొత్త సంవత్సరంలో సంక్రాంతి నుంచి రైతు భరోసా ఇవ్వాలని నిర్ణయించినట్టు వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ఇటీవల శాసనసభలో ప్రకటించారు కూడా. ఈ నెల 30న జరిగే మంత్రివర్గ సమావేశంలో రైతు భరోసాకు ఆమోదం తెలిపే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో 'రైతు భరోసా' అమలులో ప్రభుత్వం అనుసరించనున్న విధివిధానాలపై చర్చ జరుగుతోంది.**

### కుటుంబం యూనిట్‌గా తీసుకుంటే..?

**పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకంలో కుటుంబం యూనిట్‌గా తీసుకున్నారు. రైతు రుణమాఫీకి కాంగ్రెస్ ప్రభుత్వం ఇదే విధానాన్ని అనుసరించి కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకుని.. ఒక కుటుంబం మొత్తానికి కలిపి రూ. 2లక్షల రుణమాఫీ చేసింది. ఇప్పుడు రైతు భరోసాకు కూడా కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకోవాలని నిర్ణయించినట్టు సమాచారం. అంటే ఒక కుటుంబంలో ఎంత మంది పేర్ల మీద ఎంత భూమి ఉన్నప్పటికీ... ఆ కుటుంబం మొత్తానికి కలిపి ఏడెకరాలకే ప్రభుత్వ సాయం అందేలా విధి విధానాలు రూపొందించినట్టు తెలిసింది. ఇక గత ఐదేళ్లలో వరుసగా రెండేళ్లపాటు ఆదాయ పన్ను చెల్లించినవారు కుటుంబంలో ఒక్కరున్నా కూడా.. ఆ కుటుంబానికి పీఎం కిసాన్ సమ్మాన్ నిధి వర్తించదు. ఈ విధానాన్ని రైతు భరోసాకు కూడా వర్తింపజేస్తే పెద్ద సంఖ్యలో అర్హులు తగ్గిపోయే అవకాశం ఉంటుందని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి.**



# వేములవాడ రాజన్న ఆలయంలో అపచారం

**హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణంలో అపచారం చోటుచేసుకుంది. గుర్తుతెలియని వ్యక్తులు తమ పుట్టిన రోజులతో పాటు క్రిస్మస్ వేడుకల సందర్భంగా ఆలయ పరిసరాల్లో ఉండే యాచకులకు, నిరాశ్రయులకు మాంసాహారంతో కూడిన ఆహార ప్యాకెట్లను పంపిణీ చేశారు. అయితే ఆలయ పరిసరాల్లోకి మాంసాహారం తీసుకు వెళ్ళొద్దనే నిబంధనలు ఉన్నప్పటికీ.. ప్రధాన ఆలయం సమీపంలోనికి వెళ్లి మాంసాహారంతో కూడిన ఆహారం పంపిణీ చేయడం తీవ్ర విమర్శలకు దారి తీసింది. విషయం తెలుసుకున్న స్థానిక బీజేపీ నాయకులు సంఘటనా స్థలానికి చేరుకుని.. మాంసహారంతో కూడిన పాకెట్లను స్వాధీనం చేసుకొని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. జరిగిన సంఘటనపై ఆలయ ఈవో, పోలీసులు సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బీజేపీ నేతలు కోరారు. ఆలయ ప్రాంగణంలో ఇలాంటి అపచారాలు సహించమని.. భక్తులకు మళ్ళీ ఇటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.

**46 వేలమంది భక్తులు..**

తెలంగాణలో ప్రసిద్ధి పుణ్య క్షేత్రాల్లో వేములవాడ ఒకటి. ఇక్కడ కొలువైన రాజరాజేశ్వర స్వామిని దర్శించుకోవడానికి రోజూ వేల సంఖ్యలో భక్తులు తరలివస్తారు. ఈరోజు కూడా 46 వేలమంది భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. అయితే ఎప్పుడూ లేనిది ఇలా మొట్టమొదటిసారి ఆలయ ప్రాంగణంలో అపశృతి చోటు చేసుకోవడంతో భక్తులు ఆందోళన చెందుతున్నారు. దీనిపై ఆలయ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# చౌటుప్పల్ బస్టాండ్‌లో ఓ లేడి..

- **ఇద్దరు వ్యక్తులు.. అనుమానం వచ్చి చెక్ చేయగా..**

ఆంధ్రప్రదేశ్ టు తెలంగాణ.. అక్కడ ఐదు వేలు.. ఏపీలో కిలో 5వేలు.. తెలంగాణలో 12 వేలు..

మొత్తం నలుగురు వ్యక్తులు .. ఓ మహిళ.. ఇద్దరు పురుషులు.. ఏపీలోని నర్సీపట్నం నుంచి 14 కిలోల గంజాయితో బయలుదేరారు.. హైదరాబాద్ వచ్చి దానిని విక్రయించాల్సి ఉంది.. ఈ క్రమంలోనే.. తనిఖీలు జరుగుతుండటంతో భయపడి చౌటుప్పల్ బస్టాండ్‌లో ఆగిపోయారు.. అయితే.. వారికి హైదరాబాద్ కు చెందిన గంజాయ్ దిగుమతి చేసుకునే వ్యక్తి రూట్ మ్యాప్ చెబుతున్నాడు.. అలా మధ్యాహ్నం అయ్యింది.. అప్పుడే.. పోలీసులు ఎంటరయ్యారు. బిత్తర చూపులు చూస్తున్న ముగ్గురిపై అనుమానంతో అదుపులోకి తీసుకున్నారు.. వారి వద్ద ఉన్న బ్యాగును పరిశీలించగా అసలు గంజాయ్ గుట్టు గుప్పుమన్నది..

గంజాయిని రవాణా చేయడంతోపాటు విక్రయిస్తున్న అంతర్రాష్ట్ర మాదకద్రవ్యాల రాకెట్‌ను చౌటుప్పల్ పోలీసులతో కలిసి LB నగర్ జోన్ SOT బృందం ఛేదించింది.. విశ్వసనీయ సమాచారం మేరకు.. ఎల్‌బీ నగర్ జోన్‌కు చెందిన స్పెషల్ ఆపరేషన్స్ టీమ్ (ఎస్ఓటీ) సిబ్బంది అంతర్రాష్ట్ర మాదకద్రవ్యాల రాకెట్‌ను అడ్డుకుని ఒక మహిళతో సహా 3 డ్రగ్ పెడ్లర్‌లను పట్టుకున్నారు. ఇద్దరు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. మొబైల్ ఫోన్లు, 14 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నారు.. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూ. 4,01,000 ఉంటుందని పోలీసులు తెలిపారు.

**పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..**

నర్సీపట్నం నివాసి చెల్లూరి నాగవెంకట కృష్ణవేణి కూలీ పనులు చేస్తూ.. గంజాయి అక్రమ రవాణా చేసేది.. అనకాపల్లి జిల్లా కొత్తకోటకు చెందిన అడ్డూరి ప్రసాద్, పెద్దపేట గ్రామానికి చెందిన కిమిడి ప్రశాంత్ ఇద్దరూ ఆటోడ్రైవర్లు.. ముగ్గురిలో కృష్ణవేణి, ప్రసాద్ గతంలో జైలు జీవితం గడిపినట్లు పోలీసులు తెలిపారు. ఈ ముగ్గురూ కలిసి నర్సీపట్నం నుంచి 14 కిలోల గంజాయిని రవాణా చేసేందుకు.. అక్కడ రూ. కిలో 5,000 చొప్పున కొన్నారు.. హైదరాబాద్‌లో కిలో 12,000 చొప్పున అమ్మేందుకు లగేజీ బ్యాగ్‌లో దాచి తరలిస్తున్నారు. వారు మొదట నర్సీపట్నం నుండి హైదరాబాదుకు బస్సు ఎక్కారు.. కాని ప్రత్యక్ష మార్గంలో పోలీసు తనిఖీలకు భయపడి, వారు చౌటుప్పల్‌లో దిగారు.. హైదరాబాద్‌కు చెందిన త్రిభువన గోపాల్ రేవార్ తదుపరి సూచనల కోసం ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో మంగళవారం మధ్యాహ్నం సమయంలో పోలీసులు చౌటుప్పల్ బస్టాండ్ వద్ద నిందితులను పట్టుకొని వారి వద్ద నుండి గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అసలు వ్యక్తులను పట్టుకునేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయని పోలీసులు తెలిపారు.

ఈ వ్యక్తుల అరెస్ట్‌తో ఆంధ్రప్రదేశ్ హైదరాబాద్‌ల మధ్య గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతున్న సిండికేట్‌కు సంబంధించిన దందా బట్టబయలైంది. మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టేందుకు పోలీసులు వేగంగా చర్యలు చేపడుతున్నారు. స్పెషల్ ఆపరేషన్స్ టీమ్ ఈ అంతర్‌రాష్ట్ర మాదకద్రవ్యాల అక్రమ రవాణా రింగ్‌ను ఛేదించడంలో అప్రమత్తత, సమయానుకూల చర్యకు ప్రశంసలు అందుకుంది.. ఈ సందర్భంగా రాచకొండ పోలీస్ కమీషనర్ జి. సుధీర్ బాబు.. డిసిపి. మురళీధర్, చౌటుప్పల్ పోలీసులను అభినందించారు.



# అరచేతిలో చెరువుల హద్దులు

**హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:**



భవిష్యత్తు తరాలకు ఓ మంచి నగరాన్ని అందించాలన్న సమున్నత లక్ష్యంతో హైడ్రా ఏర్పాటైందని, ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తున్నామని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ స్పష్టంచేశారు. నిర్మాణ అనుమతితో సంబంధం లేకుండా.. జులైకి ముందు కట్టిన ఏ ఒక్క ఇంటిని కూడా హైడ్రా కూల్చలేదని.. చెరువులు, నాలాలు, ప్రభుత్వ భూములు, పార్కు స్థలాల్లోని వ్యాపార కేంద్రాలను, నిర్మాణంలో ఉన్న నివాస సముదాయాలను మాత్రమే నేలమట్టం చేశామన్నారు. ఇప్పటివరకు 27 ప్రాంతాల్లో కూల్చివేతలు చేపట్టి సంచలనం సృష్టించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్ మంగళవారం 'ఈనాడుఈటీవీ' ఫోన్ ఇన్ ప్రత్యక్ష ప్రసారంలో పాల్గొని.. పౌరులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా.. హైడ్రా ఏర్పాటు, చేపట్టిన కార్యక్రమాలు, లక్ష్యాలకు ప్రజలు పెద్దఎత్తున మద్దతు తెలిపారు. జిల్లాల్లోనూ హైడ్రా ఏర్పాటు చేయాలనే అభ్యర్థనలొచ్చాయి. పలు అంశాలపై స్పష్టతనిచ్చి, సందేహాలను నివృత్తి చేశారు.

**త్వరలో హైడ్రా పోలీస్‌స్టేషన్**

గుండ్లపోచంపల్లి చెరువులోకి ఓ ప్రైవేటు సంస్థ కలుషిత జలాలను వదులుతోందంటూ ప్రదీప్ అనే వ్యక్తి ఫిర్యాదు చేయగా.. నెల రోజుల్లో హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటవుతుందని, అప్పుడు నేరుగా కేసు నమోదు చేస్తామన్నారు. ప్రస్తుతానికి కాలుష్య నియంత్రణ మండలికి ఫిర్యాదు చేయాలని రంగనాథ్ సూచించారు.

**జిల్లాల్లో హైడ్రా.. సీఎం పరిశీలనలో..**

గొలుసుకట్టు చెరువులను ఆక్రమణదారులు చెరబట్టారంటూ నిర్మల్‌కు చెందిన రాకేశ్, భూమి ఆక్రమణపై వనపర్తికి చెందిన రాజు, తదితరులు వేర్వేరు జిల్లాల నుంచి కమిషనర్ రంగనాథ్‌కు సమస్యను విన్నవించారు. ఆయా జిల్లాల్లో హైడ్రాను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆ విషయాన్ని పరిశీలిస్తున్నారని, ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని రంగనాథ్ వారికి తెలిపారు. ప్రస్తుత హైడ్రా రాజధానిలోని ఓఆర్ఆర్ పరిధిలో పని చేస్తుందన్నారు. మొబైల్ యాప్ తీసుకొస్తాం.. "నాలుగు నుంచి ఐదు నెలల్లో పరిశోధన సంస్థలు, ఉపగ్రహ పటాలు, గ్రామ పటాలు, చెరువు అలుగుల ఎత్తు, కాంటూర్ స్థాయిల ఆధారంగా చెరువులన్నింటి ఎఫ్‌టీఎల్‌ను నిర్ణయించి నోటిఫికేషన్లు ఇస్తాం. ఓఆర్ఆర్ వరకు ఉన్న చెరువుల సంరక్షణ కమిటీ ఛైర్మన్‌గా హైడ్రా కమిషనర్‌ను నియమించడంతో.. ఆ ప్రక్రియలో వేగం పెంచాం. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌పై స్పష్టత రాగానే.. డిజిటల్ సమాచారంతో మొబైల్ యాప్‌ను తీసుకొస్తాం. అరచేతిలో యాప్‌ను ఉపయోగించి.. మీరున్న ప్రాంతం చెరువులో ఉందా, లేదా అని తెలుసుకోవచ్చు."

నా ఫోన్‌కు సమాచారం ఇవ్వండి.. ఇప్పటికే హైడ్రాకు 6వేల ఫిర్యాదులందాయి. కాలనీ సంక్షేమ సంఘాలు, ప్రజాప్రతినిధులు ఇచ్చిన ఫిర్యాదులను ప్రాధాన్య క్రమంలో పరిష్కరిస్తున్నాం. కొత్త ఏడాది నుంచి ప్రతి సోమవారం ట్యాంక్‌బండ్ బుద్ధభవన్‌లోని హైడ్రా ప్రధాన కార్యాలయంలో ప్రజావాణి నిర్వహిస్తాం. నేను రోజూ మధ్యాహ్నం 1.30గంట నుంచి 3.30గంటల మధ్య ఫిర్యాదులను స్వీకరిస్తున్నా. నేను అందుబాటులో లేకపోతే. నంబరు 7207923085కు వివరాలు పంపొచ్చు. ఎఫ్‌టీఎల్‌లో అనుమతి ఉంటే.. రాజేంద్రనగర్ పల్లె చెరువు వద్ద ఇంటి నిర్మాణం కోసం స్థలాన్ని కొనుగోలు చేశానని, అందులో ఇల్లు కట్టుకునేందుకు అనుమతి తీసుకుని పునాదిని నిర్మించానని, ఇప్పుడు ఇతర పనులు చేపట్టవచ్చా అంటూ అడిగిన ప్రశ్నకు.. అనుమతి ఉన్నందున ఇల్లు కట్టుకోవచ్చని సమాధానం ఇచ్చారు. ఆ చెరువుల లెక్క తేల్చుతాం.. నల్లగండ్ల చెరువు వాస్తవ విస్తీర్ణం 18ఎకరాల 39గుంటలని, అలుగు ఎత్తును పెంచడంతో 39ఎకరాలకు విస్తరించిందని శేరిలింగంపల్లికి చెందిన వెంకటేశ్, వరద నాలా, అలుగు ఆక్రమణలతో అమీన్‌పూర్ పెద్దచెరువు విస్తీర్ణం ఐదు రెట్లు పెరిగిందని ఉమ ఫిర్యాదు చేయగా.. సర్వే చేపట్టి, బాధితులకు న్యాయం చేస్తామన్నారు.

# ఆయకట్టుకు యాసంగి పండగ

**హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:**



ఉత్తర తెలంగాణ వరప్రదాయినిగా పిలుచుకునే శ్రీరామసాగర్ ప్రాజెక్టు (ఎస్సారెస్పీ)లో యాసంగి పంటలకు సరిపడా నీరుండటంతో సరస్వతి కాలువ ఆయకట్టు రైతుల్లో ఆశలు చిగురించాయి. యాసంగి సీజన్‌లో సాగు చేసుకునే పంటలకు సరస్వతి కాలువ ద్వారా వారబందీ పద్ధతిన (ఎనిమిది రోజులు విడుదల చేసి ఏడు రోజులు నిలిపివేయడం) బుధవారం నీటిని విడుదల చేశారు. పంటలు పూర్తయ్యేవరకు ఏడు విడతలుగా నీటిని సరఫరా చేయనున్నట్లు ఎస్సారెస్పీ అధికారులు వెల్లడించారు.

**ఆనందంలో అన్నదాతలు**

శ్రీరామసాగర్ జలాశయం ద్వారా జిల్లాలోని నిర్మల్, ఖానాపూర్ నియోజకవర్గాల్లోని నిర్మల్, సోన్, లక్ష్మణచాంద, మామడ, ఖానాపూర్, పెంబి, కడెం మండలాల్లోని అన్నదాతలను ఆర్థికంగా గట్టెక్కించే కల్పతరువు సరస్వతి కాలువ. ఏడు మండలాల్లో 33,968 ఎకరాల్లో పంటలు సాగవుతాయి. ఈ కాలువ ఆధారంగా 64 చెరువులు నిండుతాయి. ఎస్సారెస్పీ వరద నీటితో కళకళలాడుతుండటంతో సరస్వతి ఆయకట్టు రైతుల్లో ఆనందం తొణికిసలాడుతోంది. వానాకాలంలో వరి పంట కోతలు పూర్తికావడంతో యాసంగి సీజన్‌లో పంటలు పండించేందుకు అన్నదాతలు సమాయత్తమవుతున్నారు.

కాలువకు మరమ్మతులు అవసరం

సరస్వతి ప్రధాన కాలువకు లైనింగ్ చేసినా పలు ప్రాంతాల్లో పగుళ్లు తేలి శిథిలావస్థకు చేరాయి. శ్రీరామసాగర్ జలాశయం నుంచి నిర్మల్, సోన్, లక్ష్మణచాంద, మామడ, ఖానాపూర్, పెంబి, కడెం మండలాల్లో ప్రవహించే ఈ కాలువలో కొన్ని చోట్ల పిచ్చిమొక్కలు పెరగడంతో నీటి సరఫరాకు ఆటంకాలు ఏర్పడే అవకాశం ఉంది. ఈ ప్రధాన కాలువ కింద ఏటా 33,968 ఎకరాలకు సాగునీరు అందించాల్సి ఉంది. ఉప కాలువలు సరిగా లేకపోవడంతో 21,450 ఎకరాలకు మాత్రమే నీరందుతుందని అధికారుల లెక్కలు చెబుతున్నాయి. ప్రాధాన్యం ప్రకారం లైనింగ్ దెబ్బతిన్న ప్రాంతాలను గుర్తించి పనులు చేయాల్సి ఉన్నా.. కొన్ని చోట్ల మరమ్మతులు చేసి మరికొన్ని చోట్ల అలాగే వదిలేశారు. సోన్ మండలం న్యూవెల్మల్ నుంచి లక్ష్మణచాంద మండలం రాచాపూర్ గ్రామాల మధ్య రెండు కిలోమీటర్ల పరిధిలో కేవలం మూడు చోట్ల లైనింగ్ పనులు చేసి వదిలేశారు. న్యూవెల్మల్ సమీపంలో పిచ్చిమొక్కల కారణంగా కాలువ లైనింగ్ ఆనవాళ్లు కనిపించటం లేదు. దాదాపు పది కిలోమీటర్ల మేర కాలువకు ఇరువైపులా లైనింగ్‌పై పిచ్చిమొక్కలు, చెట్లు పెరగడంతో నీటి ప్రవాహానికి అడ్డంకిగా మారాయి. ప్రధాన కాలువతోపాటు ఉప కాలువలను తాత్కాలికంగా మరమ్మతులు చేయిస్తే ఈ సీజన్‌లో చి'వరి' వరకు సాగునీరు అందే అవకాశం ఉంది.

# హైదరాబాద్‌లో అంతు లేని నేరాలు.. ఏడాదిలో ఎన్ని వేల కేసులంటే?

**హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:**

ఈ మధ్య కాలంలో సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయి. అంతా డిజిటల్ కావడంతో కేటుగాళ్ల పంట పండింది. దేశంలో సైబర్ నేరాల్లో తెలంగాణ టాప్ 5లో ఉంది. అయితే రాష్ట్రంలోని సైబరాబాద్, హైదరాబాద్, రాచకొండ ట్రైకమిషనరేట్లలో ఎక్కువగా సైబర్ నేరాలు జరుగుతున్నాయి. దీనికి ముఖ్య కారణం.. ఈ ప్రాంతాల్లో నివసించేవారు తెలుగుతో పాటు హిందీ, ఇంగ్లీషు కూడా మాట్లాడటంతో కేటుగాళ్లకు మంచి అవకాశంగా మారడంతో ట్రైకమిషనరేట్లలో మొత్తం 20,414 కేసులు నమోదైనట్లు తెలుస్తోంది. సైబర్ నేరాల మోజులో పడవద్దని ప్రభుత్వం ఎన్ని సూచనలు ఇస్తున్న వీటి బారిన పడే వారి సంఖ్య రోజురోజుకీ పెరిగిపోతుంది. కానీ రికవరీలు మాత్రం ఆశించినంత స్థాయిలో లేవని విమర్శలు కూడా ఉన్నాయి.

**డ్రగ్స్‌కి అడ్డాగా మారుతున్న తెలంగాణ**

డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తెలంగాణను మార్చాలనే ఉద్దేశంతోనే తెలంగాణ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. కానీ రోజురోజుకీ డ్రగ్స్ విక్రయిస్తున్న వారి సంఖ్యతో పాటు అరెస్టుల సంఖ్య కూడా పెరుగుతోంది. పోలీసులు ప్రత్యేక విభాగాలుగా డ్రగ్స్ దందాదారులను పట్టుబడుతున్నారు.

**తగ్గిన మరణాల సంఖ్య**

యూటర్న్‌లు పెంచడం, ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం, డ్రంకెన్ డ్రైవ్‌లు నిర్వహించడం వల్ల రోడ్డు ప్రమాదాలు, మరణాల సంఖ్య గతంలో కంటే ఇప్పుడు తగ్గినట్లు తెలుస్తోంది. లైసెన్సులు లేని వారిని సస్పెండ్ చేయడం లేదా



జైలు శిక్షలు విధించడం వల్ల ట్రాఫిక్ నియమాలపై ప్రజల్లో అవగాహన పెరిగిందని, దీంతో మరణాల సంఖ్య తగ్గాయని తెలిపారు. మొత్తం 7,861 ఘటనల్లో 1798 మంది మృతి చెందారు.

మహిళల రక్షణ కోసం నిర్భయ, షీటీమ్స్ వంటి విధానాలు ఉన్నా కూడా మహిళలపై నేరాలు మాత్రం తగ్గడం లేదు. వయస్సుతో సంబంధం లేకుండా నేరాలు పెరిగాయి.

**లాభాల ఆశచూపి..**

స్కీమ్‌లు, రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడులు పెడితే భారీ లాభాలు వస్తాయని మాయ చేసి డబ్బు దోచేసిన ఆర్థిక కేటుగాళ్లు ఎక్కువయ్యారు. కేవలం ఒక్క ఏడాదిలో సైబరాబాద్‌లో రూ.3 వేల కోట్లు, హైదరాబాద్‌లో వెయ్యి కోట్ల వరకు దోచేసినట్లు తెలుస్తోంది. దోచేసిన డబ్బును కేటుగాళ్లు విచ్చలవిడిగా ఖర్చు పెట్టేయడంతో.. అరెస్టు మాత్రమే జరుగుందని, డబ్బు రికవరీ జరగడంలేదట. దీనికి తోడు పోలీసులు కూడా బలమైన కారణాలతో కేసు నమోదు చేయకపోవడం వల్ల వారు తిరిగి బెయిల్ మీద బయటకు వచ్చి మళ్లీ నేరాలకు పాల్పడుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి

# మహిళా కానిస్టేబుల్, కంప్యూటర్ ఆపరేటర్ మృతి.. ఎస్సై అదృశ్యం

**కామారెడ్డి ,తెలంగాణ ముచ్చట్లు:**

కామారెడ్డి నేరవిభాగం: కామారెడ్డి జిల్లా భిక్కనూరు ఎస్సై సాయికుమార్, బీబీపేట ఠాణాలో పనిచేస్తున్న కానిస్టేబుల్ శ్రుతి, బీబీపేట సహకార సంఘంలో ఆపరేటర్‌గా పనిచేస్తున్న నిఖిల్ అనే యువకుడు ఒకేసారి అదృశ్యమైన ఘటన జిల్లాలో కలకలం సృష్టించింది. సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి చెరువు ఒడ్డున వారి వస్తువులు కనిపించడంతో పోలీసులు చెరువులో బుధవారం రాత్రి గాలింపు చేపట్టారు. అర్ధరాత్రి సమయానికి శ్రుతి, నిఖిల్ మృతదేహాలు చెరువులో లభ్యమయ్యాయి. జిల్లా ఎస్పీ సింధుశర్మ ఆధ్వర్యంలో పోలీసులు.. ఎస్సై ఆచూకీ కోసం గాలిస్తున్నారు. వివరాల్లోకి వెళ్లితే... భిక్కనూరు ఎస్సై సాయికుమార్ సెల్‌ఫోన్ బుధవారం మధ్యాహ్నం మూడు గంటల నుంచి స్విచ్ఆఫ్ రావడంతో పోలీసు అధికారులు ఆయన కోసం ఆరా తీయడం ఆరంభించారు. బీబీపేట ఠాణాలో పనిచేస్తున్న కానిస్టేబుల్ శ్రుతి బుధవారం ఉదయం విధులు ముగించుకుని ఇంటికి వెళ్తున్నట్లు స్టేషన్లో చెప్పి బయటికి వచ్చారు. మధ్యాహ్నమైనా కూతురు రాకపోవడంతో గాంధారి మండలం గుర్జాల్‌లో ఉంటున్న ఆమె తల్లిదండ్రులు బీబీపేట పోలీసులకు సమాచారం ఇచ్చారు. స్టేషన్ నుంచి ఎప్పుడో వెళ్లిపోయినట్లు వారు తెలపడంతో ఆందోళన చెందిన శ్రుతి తల్లిదండ్రులు వెంటనే అధికారులను సంప్రదించారు. ఆమె ఫోన్ సిగ్నల్ ఆధారంగా సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి చెరువు వద్ద ఉన్నట్లు గుర్తించారు. ఎస్పీ ఆధ్వర్యంలోని పోలీసులు హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. బుధవారం రాత్రి 11 గంటల ప్రాంతంలో చెరువు వద్ద కానిస్టేబుల్ శ్రుతి సెల్‌తోపాటు బీబీపేటకు చెందిన నిఖిల్ సెల్ కూడా దొరికింది. భిక్కనూరు ఎస్సై సాయికుమార్‌కు చెందిన కారు, పాదరక్షలు, నిఖిల్ పాదరక్షలూ కనిపించాయి. అనుమానంతో చెరువులో గాలించడంతో ఇద్దరి మృతదేహాలు బయటపడ్డాయి. ఎస్సై ఫోన్ స్విచ్ఆఫ్ అని వస్తుండడంతో ఏం జరిగి ఉంటుందన్నది అంతుచిక్కడం లేదు.





# మున్సిపాలిటీ లో యెన్కెపల్లి వద్దు గ్రామపంచాయతీ ముద్దు

**మొయినాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**

చేవెళ్ల నియోజకవర్గం లోని మొయినాబాద్ మండల పరిధిలోని యెన్కెపల్లి. హిమాయత్ నగర్. అజిత్ నగర్. చిలుకూర్. పెద్ద మంగళారం. సురంగల్. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కుమ్మరి రాము మాట్లాడుతూ.. మొయినాబాద్ ఏడు గ్రామాలను మున్సిపాలిటీగా చేయాలని ప్రభుత్వం నిర్ణయాలు. తీసుకోవడం సరికాదని. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ప్రజాపాలన .ప్రజల కోసం ప్రజల అభిప్రాయం కోసం. పెట్టాడు. ఈ మొయినాబాద్ మండలంలో ఉన్న ఏడు గ్రామాల కోసం కూడ. ప్రజాపాలన ప్రజా సేకరణ ప్రజల అభిప్రాయం తెలుసుకున్న తరువాత ముందుకు వెళ్లాలని. ప్రభుత్వం ప్రజల నిర్ణయం తీసుకున్న తరువాత ముందుకు వెళ్లాలని సూచించారు.పచ్చని పల్లెల్లో మున్సిపాలిటీ చిచ్చు వద్దని గ్రామ పంచాయతీలుగానే ఉండనివ్వాలని మున్సిపాలిటీ కావాలని ఏ ప్రజలు కోరలేదని... ఇష్టానుసారంగా మున్సిపాలిటీకి చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుని ప్రజల గొంతు. కోయవద్దని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కుమ్మరి రాము, అన్నారు. మొయినాబాద్ లోని ఏడు గ్రామాలను మున్సిపాలిటీగా ఏర్పాటు చేస్తున్నామని ప్రభుత్వం చేసిన ప్రకటనను వ్యతిరేకిస్తూ బిఆర్ఎస్ నేతలు మాకు మున్సిపాలిటి వద్దు గ్రామ పంచాయతీలే ముద్దు అని వివాదాలు చేస్తూ బుధవారం యెన్కెపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. ప్రభుత్వం నిర్ణయానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య ఏకపక్షంగా వ్యవహరించి మొయినాబాద్ లోని ఏడు గ్రామాలతో మున్సిపాలిటీ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చే ప్రభుత్వం చేత ప్రకటిన చేయించారని అన్నాడు. మున్సిపాలి కావాలని ఏ ప్రజలు స్థానిక ఎమ్మెల్యేను కోరారని, ఎవరి అభిప్రాయాలను పరగణిలోనికి తీసుకోకుండ ఎలా మున్సిపాలిటి చేస్తారని చెప్పారు. మున్సిపాలిటి కంటే ముందు మొయినాబాద్ మండల ప్రజల మీద 111ను సడలించి గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 89ను అమలు చేసే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి ఎమ్మెల్యే తమ చిత్తశుద్ధి చాటుకోవాలని డిమాండ్ చేశారు. ముందుగా జీవో 111ను పూర్తిగా ఎత్తివేసి అప్పుడు మున్సిపాలిటిని ఏర్పాటు చే నిర్ణయం తీసుకోవాలని అన్నారు. మున్సిపాలిటి వలన ప్రజలు ఎలాంటి ప్రయోజనం లేదని ఎవరి లబ్ధి కోసం ఎవరి ప్రయోజనాల కోసం మున్సిపాలిటి చేస్తున్నారని ప్రశ్నించారు.

తెలంగాణ
TELANGANA MUCHATLU
ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
గురువారం 26 –12–2024





# నేడు సి.పి.ఐ ప్రదర్శన, సభ

- హాజరుకానున్న కూనంనేని
- తోర్నాలు, ప్లెక్సీలు ఏర్పాటు

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

భారత కమ్యూనిస్టుపార్టీ ఆవిర్భాసభ గురువారం ఉదయం జరుగనున్నది. ఆవిర్భాదినోత్సావాన్ని పురస్కరించుకొని ఖమ్మంలో భారీ ప్రదర్శన నిర్వహించనున్నారు. వందో సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంగా వంద మంది రెడ్ షర్ట్ వాలంటీర్లు అరుణ పతాకాలతో ప్రదర్శన ముందుభాగాన నిలుపనున్నారు. పాత కలెక్టరేట్ నుంచి ప్రారంభమయ్యే ప్రదర్శనలో రెడ్షర్ట్‌వలం టీర్ల తరువాత డప్పు, కోలాట నృత్యాలు కార్యకర్తల ప్రదర్శన సాగనున్నది. భక్తరామదాసు కళాక్షేత్రం సభను నిర్వహించనున్నారు. ఈ సభలో సి.పి.ఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు పశ్యపద్మ, బాగం హేమంతరావు తదితరులు పాల్గొననున్నట్లు సి.పి.ఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ తెలిపారు. సభ ప్రచారంలో భాగంగా ఖమ్మం నగరంలో తోర్నాలు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇప్పటికే జిల్లా వ్యాపితంగా సభలు, సమావేశాలు నిర్వహించడం జరిగిందన్నారు. 99 ఏళ్ళ సుదీర్ఘ చరిత్రకలిగిన భారత కమ్యూనిస్టుపార్టీ వందో సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంగా సుదీర్ఘ పోరాట చరిత్రను నేటి తరాలకు తెలియజెప్పేందుకు ఏడాది పొడవునా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. గురువారం జరిగే ప్రదర్శనలో 5 వేల మంద ప్రజలు పాల్గొనున్నారని సురేష్ తెలిపారు. ప్రజాఉద్య చుక్కానిగా ఉన్న సి.పి.ఐ ప్రజా సమస్యలపై పోరాటంలో ముందు వరుసలో నిలిచిందని పాలకుల విధానాలు సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో కమ్యూనిస్టుల పురోగమనం తప్పదని సురేష్ తెలిపారు.

**ఏపూరి బ్రహ్మం ఇక లేరు సి.పి.ఐ నేతల ఘన నివాళి**

భారత కమ్యూనిస్టుపార్టీ ఉమ్మడి ఖమ్మంజిల్లా సీనియర్ నాయకులు ఏపూరి బ్రహ్మం (75) తీవ్ర అనారోగ్యంతో బుధవారం తెల్లవారుఝామున మృతి చెందారు, సింగరేణి ఉద్యోగిగా, ట్రేడయూనియన్, సి.షిఐ, రైతు సంఘం రాష్ట్ర నాయకులుగా పనిచేశారు. బ్రహ్మంకు భార్య, ఒక కుమార్తె ఉన్నారు. బ్రహ్మం మృతి వార్త తెలిసిన వెంటనే సి.పి.ఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ తదితరులు బ్రహ్మం భౌతికాయాన్ని సందర్శించి పూలమాలలు వేసినివాళులర్పించారు. బ్రహ్మం మృతితో సి.పి.ఐ ఒక నిబద్ధత కల నాయకున్ని కోల్పోయారన్నారు. నివాళులర్పించిన వారిలో రాష్ట్ర సమితిసభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, యర్రాబాబు, ఏపూరి లతాదేవి, జిల్లా కార్యవర్గసభ్యులు పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి పుచ్చకాయల వెంకటేశ్వరరావు, జిల్లా సమితిసభ్యులు తాటి నిర్మల పాల్గొన్నారు.

# ఇంటర్మీడియెట్ ఉచిత విద్య కోసం దరఖాస్తులకు ఆహ్వానం

**ఖమ్మం బ్యూరో,తెలంగాణ ముచ్చట్లు:**



వికారాబాద్ కేంద్రంగా నడుస్తున్న గయాసుద్దీన్ బాబు ఖాన్ చారిటబుల్ ట్రస్ట్(జీబీకే) ఆధ్వర్యంలో హైదరాబాద్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్ (హెచ్ ఐ ఇ) జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ఉచిత సీటు కోసం పదో తరగతి చదువుతున్న విద్యార్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు హెచ్ఐఈ డైరెక్టర్ జావేద్ హుద్ తెలిపారు. బుధవారం ఖమ్మం నగరంలోని సితార హోటల్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన సదస్సులో ఆయన మాట్లాడారు. విద్యార్థులకు (బాలురు) డిసెంబర్ 15 నుండి జనవరి 15 వరకు ఆన్లైన్లో హైసెట్ 25 పరీక్ష నిర్వహిస్తున్నట్లు హెచ్ఐఈ డైరెక్టర్ జావేద్ హుద్ అన్నారు. విద్యావంతులు ,మేధావుల, విద్యార్థులు , తల్లిదండ్రులతో జరిగిన హైసెట్ 25 దరఖాస్తు చేసుకునే ప్రక్రియపై అవగాహన సదస్సు లో ట్రస్టీ జావేద్ హుద్ మాట్లాడుతూ హెచ్ఐఈ కళాశాల 13 సంవత్స రాల నుంచి నాణ్యత ప్రమాణాలతో నడుపుతు న్నామని పేర్కొన్నారు. ఉచిత వసతి, భోజన సౌక ర్యాలు కల్పిస్తున్నామన్నారు. కుల మతాలకు అతీతంగా విద్యార్థులు 125 సీట్లకు ఈ పరీక్షలు రాసి, ఉత్తీర్ణులు కావాలని కోరారు. ఇంటర్మీడియెట్ ఎంపీసీ, బైపిసి, ఎంఇసి కోర్సుల్లో తమ కళాశాలలో ఉచితం గా విద్యనందిస్తామని పేర్కొన్నారు. జేఈఈ మెయిన్స్, నీట్, ఎంసెట్ (ఐఐటీ, ఎన్ఐటీ, ఎంబీ బీఎస్ కోసం), ఎంఈసీ కోసం ఇంటిగ్రేటెడ్ కోచింగ్ తో పూర్తి రెసిడెన్షియల్ ప్రోగ్రామ్ అందిస్తున్నామన్నారు. సమగ్ర సమాచారం కోసం సెల్ నంబరు 9866556876 సంప్రదించాలని కోరారు. పూర్తి వివరాలకు హెచ్ టీటీపీ://హెచ్ఐఈఎస్ఈటీ డాటిన్ వెబ్సైట్లో సంప్రదించవచ్చని పేర్కొ న్నారు. కార్యక్రమంలో మొహమ్మద్ మొయిన్ , ట్రస్ట్ ఇన్స్పెక్టర్ అబ్దుల్ మలీక్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచ శాంతి దూత జీసస్

- క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్

**ఖమ్మం బ్యూరో,తెలంగాణ ముచ్చట్లు:**

మానవాళికి జీసస్ ఇచ్చిన సందేశాలు, బోధనలు ప్రస్తుత మానవ జీవనానికి ఎంతో అవసరమని, డిసిసి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు. క్రిస్టమస్ సందర్భంగా పలు చర్చిలలో జరిగిన ప్రార్థన కార్యక్రమాల్లో పాల్గొని మల్లి బాబు యాదవ్ కేక్ కట్ చేసి మత విశ్వాసకులకు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచంలో సత్యం శాంతి అహింస విధానాలతో ప్రపంచం శాంతివంతంగా ఉంటుందని, పరమత సహనం పాటించాలని, క్రీస్తు చేసిన బోధనలు ప్రపంచశాంతికి ఆదర్శ మార్గమని, మల్లి బాబు యాదవ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బానోతు నరసింహ నాయక్, పాస్టర్లు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, గుండ్ల ఏసోబు, సామేలు మంజుల ప్రీతి, గుండ్ల చిరంజీవి, సునీల్, ఆదూరి శ్రీను మోదుగు ఆనందరావు, గుండ్ల వెంకటరత్నం, మోదుగు సుధాకర్, ఆ దూరి రాంబాయి, దయామణి, మరియు మత విశ్వాసకులు మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు







క్రిస్మస్ కేక్ కట్ చేస్తున్న మంత్రి సీతక్క

# ఏసు ప్రభువు బోధించిన... బోధనలు భావితరాలకు అందించాలి

- క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి సీతక్క
- ములుగు జిల్లాలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**ములుగు,తెలంగాణ ముచ్చట్లు:**

ములుగు జిల్లా కేంద్రంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఓలి మినీ స్ట్రీట్ చర్చిలో మరియు లిటిల్ ఫ్లవర్ స్కూల్ ప్రాంగణంలో జరిగిన వేడుకలకు రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి, రాష్ట్ర ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సీతక్క మాట్లాడుతూ, "ఏసు క్రీస్తు బోధనలు ప్రపంచానికి శాంతి, సౌభ్రాతృత్వం అందించే విలువలను ప్రతిపాదిస్తాయి. స్వార్థరహిత జీవనం, ప్రేమ, క్షమ, దయ, మరియు జ్ఞానాన్ని పంచుకోవడం వంటి బోధనలు నేటి సమాజానికి ఎంతో అవసరం అని అన్నారు . ఈ బోధనలను భావితరాలకు చేరవేసే బాధ్యత మనందరి మీద ఉంది" అని పేర్కొన్నారు.శాంతి, ప్రేమ సందేశాలతో వేడుకలు క్రిస్మస్ వేడుకల్లో ప్రత్యేక ప్రార్థనలు, ఆధ్యాత్మిక కీర్తనలు నిర్వహించబడ్డాయి. మంత్రి సీతక్కతో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్, అలాగే కాంగ్రెస్ పార్టీకి చెందిన రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రపంచమంతా జరుపుకునే ఏకైక పండుగ క్రిస్మస్ మాత్రమే

- కరుణాపురం క్రీస్తు జ్యోతి ఆశ్రమంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు
- ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**ధర్మసాగర్,తెలంగాణ ముచ్చట్లు:**

ధర్మసాగర్ మండలం కరుణాపురం క్రీస్తుజ్యోతి ప్రార్థనా మందిరంలో క్రిస్మస్ వేడుకలు ఎంతో ఆధ్యాత్మికమైన వాతావరణంలో నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి,మరియు వారి సతీమణి వినయరాణి హాజరయ్యారు.

**ప్రత్యేక ప్రార్థనలు, శాంతి సందేశం**

చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన తర్వాత కడియం శ్రీహరి క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రేమ, త్యాగం, దాతృత్వం, మరియు సహనం అనే సుగుణాలను ఆచరించడం ద్వారా మానవాళి శ్రేయస్సు సాధ్యమవుతుంది. ఏసుక్రీస్తు జీవితం అందరికీ మార్గదర్శకంగా నిలుస్తుంది" అని అన్నారు.

**భారతదేశం సర్వమత సమ్మేళనం**

"భారతదేశం సర్వ మతాల సమ్మేళనానికి చిహ్నం. అందరూ ఒకరిని ఒకరు ప్రేమించాలి, శాంతి మార్గంలో నడవాలి, పేదవారికి తోడ్పాటు అందించాలి" అని ఆయన క్రీస్తు బోధనలు గుర్తుచేశారు. ప్రపంచంలో అత్యధికమంది శాంతి కోసం జరుపుకునే పండుగగా క్రిస్మస్‌కు విశిష్టమైన ప్రాముఖ్యత ఉందని అన్నారు.

**కరుణాపురం చర్చి ప్రత్యేకత**

కరుణాపురం క్రిస్తుజ్యోతి ప్రార్థనా మందిరం ఆసియాలోనే అతిపెద్ద చర్చిగా పేరుపొందిందని, ఈ ప్రాంత ప్రజలకు ఇది గర్వకారణమని ఆయన తెలిపారు. ఈ చర్చి ప్రాంగణాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు.

**ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం**

"ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం. మత పరంగా లేదా సామాజికంగా ప్రజల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తోంది" అని ఆయన పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో క్రిస్తుజ్యోతి ప్రార్థనా మందిరం వ్యవస్థాపకులు పాస్టర్ పాల్సన్ రాజ్, ఇతర పాస్టర్లు, క్రైస్తవ సోదరులు, ప్రజాప్రతినిధులు, మరియు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఏసుక్రీస్తు బోధనలు మానవాళికి మార్గదర్శకం

- వెల్టూరు మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

ఏసుక్రీస్తు బోధనలు మానవాళికి మార్గదర్శకం అని పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా క్రైస్తవ సోదర, సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. బుధవారం స్థానిక నాయకులతో కలిసి ఆయన వెల్టూరు గ్రామంలోని ప్రేయర్ పవర్ చర్చి మరియు మన చర్చి లో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు.నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించమని చెప్పిన యేసు క్రీస్తు బోధనలు విశ్వ మానవాళికి మార్గదర్శకంగా నిలుస్తాయి.

విశ్వ మానవులకు ప్రేమ సౌభాతత్వం పంచిన ఏసుక్రీస్తు మార్గం ప్రతి ఒక్కరికి అనుసరణీయం అని అన్నారు .అన్ని మతాల సారాంశం మానవత్వమేనని ఆయన ఎంచుకున్న మార్గం అందరికీ దిక్సూచిగా నిలుస్తోంది.శాంతి సహనం కరుణ ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని బోధించిన జీసస్ మాటలు సదా అనుసరించాల్సిన మార్గం.ఏసు క్రీస్తు నేర్పిన మార్గంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం సర్వమత హితంగా పరిపాలన చేస్తుంది. అన్ని మతాల ప్రజల అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం స్థిర సంకల్పంతో కట్టుబడి పని చేస్తుంది. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా క్రైస్తవ సోదర, సోదరీమణులు ఆనందంగా ఈ పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. పాస్టర్ సుధాకర్, సురేష్‌కుమార్ చర్చిలలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించి, ప్రత్యేక ప్రార్థనలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాస్టర్స్ సురేష్ కుమార్, సుధాకర్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు డిఎస్ మహేష్, వెల్టూర్ ఉన్ని చేనేత పరిశ్రమ సంఘం ప్రెసిడెంట్ సి .వెంకటేశ్వర్లు, వివేకానంద,పట్నం సత్యన్న తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీల్లోనూ సత్తా చాటాలి : మంత్రి పొంగులేటి

- సీఎం కప్ కు ఎన్నికైన అనితను అభినందిస్తూ ప్రకటన

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం అర్బన్ మండలం మల్లెమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న కె. అనిత అనే విద్యార్థిని సీఎం కప్ పోటీల్లో భాగంగా ఇటీవల ఖమ్మం నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో జరిగిన పుట్ బాల్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి సీఎం కప్ పోటీలకు ఎంపికైన విషయం విధితమే. ఈ సందర్భంగా అనితను అభినందిస్తూ తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. తన నియోజకవర్గానికి చెందిన విద్యార్థిని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అవ్వడం గర్వకారణమని తెలిపారు. హైదరాబాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి పుట్ బాల్ పోటీల్లోనూ అనిత సత్తా చాటి పాలేరు నియోజకవర్గానికి, ఖమ్మం జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నట్లు మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.



# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న దయాకర్ రెడ్డి

**ఖమ్మం బ్యూరో,తెలంగాణ ముచ్చట్లు:**

పాలేరు నియోజకవర్గంలో బుధవారం జరిగిన క్రిస్మస్ వేడుకల్లో తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఖమ్మం రూరల్ మండలంలో నాలుగో తరగతి ఉద్యోగుల కాలనీ, ఎదులాపురం, గుదిమళ్ళ, కొండాపురం గ్రామాల్లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో, తిరుమలాయపాలెం మండలం ఏలువారిగూడెంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులకు పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. చర్చి ఫాస్టర్ లు దయాకర్ రెడ్డిని ఆశీర్వదించారు. అనంతరం ఖమ్మం రూరల్ మండలం వరంగల్ క్రాస్ రోడ్డులో వావ్ ఎలక్ట్రికల్ స్కూటీ షోరూంను ప్రారంభించారు. అదేవిధంగా తిరుమలాయపాలెం మండలం బచ్చోడులో రామసహాయం అరవింద్ రెడ్డి తల్లి సంవత్సరీక కార్యక్రమంలో పాల్గొన్నారు.





# అనారోగ్యంతో బాధపడుతున్న లకావత్ తార్య ని పరామర్శించిన బంజారా నాయకులు

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ లకావత్ వెంకటేశ్వర్లు వారి తండ్రి గారైన బూర్గంపాడు మండలం అంజనాపురం గ్రామంలో న్యూరో (బ్రెయిన్) సమస్యతో గత కొన్ని రోజుల నుండి బాధపడుతూ బెడ్ సిక్ లో ఉన్న లకావత్ తార్య ని బుధవారం భద్రాద్రి బంజారా సేవా సంఘం నాయకులు పరామర్శించినారు ఈ సందర్భంగా వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కలిపించి ఈ కుటుంబానికి అండగా నిలబడతామని భరోసా కల్పించినారు ఈ పరామర్శించిన వారిలో బాదావత్ గోవిందు టీఎస్ టి డబ్ల్యూ టి యు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భనోత్ కృష్ణ గురుకులం సెల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాదావత్ బన్సీలాల్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య తారాచంద్ ఎన్ సి సి ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
తెలుగు దిన పత్రిక

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- **తక్షణమే ప్రతి మహిళకు రూ 2500 ఇవ్వాలి.**
- **18 ఏళ్లు నిండిన ఆడపిల్లలకు స్కూటీల పంపిణీ ఏమైంది..**
- **కల్యాణలక్ష్మి, షాది ముబారక్ పెళ్లికి తులం బంగారం ఏమైంది.**
- **రైతు భరోసా ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తే రణమే..**
- **కాళేశ్వరం ప్యాకేజీ 19 పనులను ఆపేసి మెదక్ కు కన్నీళ్లు తెప్పిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి.**
- **మెదక్ లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత.**
- **తెలంగాణకు తలమానికం మెదక్ చర్చి.**
- **క్రిస్మస్ సందర్భంగా మెదక్ చర్చిని సందర్శించిన ఎమ్మెల్సీ కవిత.**




**మెదక్ జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు:**

కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహిళలను నమ్మించి మోసం చేసిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. మహిళల పట్ల ప్రభుత్వానికి నిర్లక్ష్యం, వివక్ష ఎందుకని నిలదీశారు. ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేసే సోయి ప్రభుత్వానికి లేదని విమర్శించారు. తక్షణమే మహిళలకు నెలకు రూ 2500 ఇవ్వడం, 18 ఏళ్లు నిండిన ఆడపిల్లలకు స్కూటీలను పంపిణీ చేసే కార్యక్రమాలను మొదలు పెట్టాలని డిమాండ్ చేశారు. క్రిస్మస్ సందర్భంగా బుధవారం నాడు ఎమ్మెల్సీ కవిత మెదక్ చర్చిని సందర్శించారు. అక్కడ ప్రార్థనలు చేశారు. అనంతరం మెదక్ లోని తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ..కాంగ్రెస్ పాలనలో క్రిస్మస్ గిఫ్ట్, రంజాన్ తోఫా, బతుకమ్మ చీరల పంపిణీ ఎగిరిపోయాయని విమర్శించారు. క్రిస్మస్ సందర్భంగా మెదక్ చర్చిని సందర్శించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు నెలకు 2500 ఇస్తామని ప్రకటిస్తారని మహిళలు ఆశించారు. కళ్యాణ లక్ష్మీ తో పాటు తులం బంగారం ఇస్తామని ప్రకటన చేస్తారని ప్రజలు ఆశించారు. కానీ రేవంత్ రెడ్డి అలాంటి ఆలోచన చేయడం లేదు.అని వ్యాఖ్యానించారు. మహాలక్ష్మీ పథకం కింద నెలకు రూ. 2500 చెల్లించకపోవడంతో ప్రభుత్వం ఆడబిడ్డలకు ఇప్పటికీ రూ. 30 వేలు బాకీ పడిందని వివరించారు. 18 ఏళ్లు నిండిన ఆడపిల్లలకు తక్షణమే స్కూటీల పంపిణీ కార్యక్రమాన్ని మొదలుపెట్టాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ కిట్ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేయడం దారుణమని అన్నారు. ఈ పథకాన్ని నిలిపివేయడం వల్ల ప్రసవాలకు ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్తున్నారని, తద్వారా ప్రజలపై తీవ్రమైన ఆర్థిక భారం పడుతోందని పేర్కొన్నారు. రాష్ట్రంలో 40 శాతం నేరాలు పెరగడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. నేరాల రేటు పెరగడం ప్రభుత్వం మహిళల పట్ల చూపిస్తున్న నిర్లక్ష్యానికి నిదర్శనమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బంధును ఎగ్గొట్టిందని ఎమ్మెల్సీ కవిత మండిపడ్డారు. తక్షణమే రైతు భరోసా పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా కింద అర్హులను తగ్గించే ప్రయత్నం చేయవద్దని ప్రభుత్వానికి సూచించారు. కేంద్ర ప్రభుత్వపు నిబంధలను అమలు చేస్తే 30 శాతం రైతులకు కూడా రైతు భరోసా రాదు. నిబంధనల పేరిట కారు ఉందనో, ఆదాయపు పన్ను చెల్లిస్తున్నారనో, మరైనా సాకు చెప్పి సాగు చేసే రైతులకు రైతు భరోసా ఎగ్గొడితే చూస్తూ ఊరుకోబోమురాష్ట్రంలో ఇప్పటి వరకు 30 శాతం వరి ధాన్యాన్ని కూడా ప్రభుత్వం సేకరించలేదని ఎండగట్టారు. ధన్యానికి బోనస్ ఇస్తామని చెప్పిన ప్రభుత్వం... ఇప్పుడు కేవలం సన్న వడ్లకే పరిమితం చేసిందని, అది కూడా సరిగ్గా ఇవ్వడం లేదని విమర్శించారు. మాట మార్చడం తప్పా ప్రభుత్వంలో ఏం కనిపించడం లేదని, మొక్కజొన్నలు, కందులు, సోయాబీన్, పత్తి వంటి పంటలను మద్ధతు ధరను పెంచుతామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. చెక్కర ఫ్యాక్టర్లను ఎప్పుడు తెరిపిస్తారని ప్రభుత్వాన్ని నిలదీశారు. బోధన్, మెదక్ తో పాటు ఇతర మూతబడిన షుగర్ ఫ్యాక్టరీలను తెరిపిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని, కాబట్టి ఆ దిశగా తక్షణమే చర్యలు తీసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ అధికారం లోకి వచ్చి ఏడాది గడిచినా ఇంకా రేషన్ కార్డులు ఇవ్వలేదని, వాటిని త్వరగా జారీ చేసి ఇంట్లో ఎంత మంది ఉంటే అంత మందికి రేషన్ బియ్యం పంపిణీ చేయాల్సిందేనని స్పష్టం చేశారు. మెదక్ కు నీళ్లు వచ్చే కాళేశ్వరం ప్యాకేజీ 19 పనులను ప్రభుత్వం నిలిపివేడయం దారుణమని అన్నారు. కేసీఆర్ పై కోపాన్ని మెదక్ ప్రజలపై తీర్చుకుంటే ఏమొస్తుందని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్యాకేజీ 19 పనులను కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మరోవైపు, తెలంగాణకు తలమానికం మెదక్ చర్చి అని ఎమ్మెల్సీ కవిత అన్నారు. బీఆర్ఎస్ కేసీఆర్ కు క్రైస్తవులకు పేగుబంధం ఉందని, తెలంగాణ కోసం ప్రార్థన చేయని చర్చి లేదని గుర్తు చేశారు. మత సహనానికి నిదర్శనం మెదక్ అని స్పష్టం చేశారు. మెదక్ జిల్లాను కేసీఆర్ ఎంతో అభివృద్ధి చేశారని చెప్పారు. కేసీఆర్ గోదావరి జలాలతో సింగూరును నింపారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీలు శేరి శుభాష్ రెడ్డి, యాదవ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మెన్ లు మఠం భిక్షపతి, మేడే రాజీవ్ సాగర్, జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు ఏం లావణ్య రెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్ లు కృష్ణ రెడ్డి, మామిళ్ళ ఆంజనేయులు వంజరి. జయరాజ్ ఆర్కే.శ్రీనివాస్ భీమరి కిషోర్, మెదక్ మండల పార్టీ అధ్యక్షులు అంజ గౌడ్, పట్టణ పార్టీ కో కన్వీనర్లు లింగ రెడ్డి, కృష్ణ గౌడ్, జుబేర్ అహ్మద్, బిఆర్ఎస్ శ్రేణులు నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బలిజపల్లి గ్రామాన్ని వీలినం ఎత్తివేయాలి.. లేనియెడల నిరసన దీక్ష కొనసాగిస్తాం

- **మాజీ సర్పంచ్ జయంతి**

**వనపర్తి ,తెలంగాణ ముచ్చట్లు:**

వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం బలిజపల్లి గ్రామాన్ని విలీనం ఎత్తివేయాలని లేనియెడల నిరసన దీక్ష చేపడతామని బలిజపల్లి గ్రామ మాజీ సర్పంచ్ జయంతి అన్నారు. మూడవరోజు మండల పరిధిలోని బలిజపల్లి గ్రామంలో నిరసన దీక్ష కొనసాగించారు. బలిజపల్లి గ్రామ ప్రజలు నిరసనలో దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీలీనం ఉప సవరించుకోవాలని వారు అన్నారు .లేని ఎడల జంట గ్రామాలలో ఘర్షణ వాతావరణ ఏర్పడుతుందని అన్నారు. కొన్ని ఏండ్ల నుండి బలిజ పల్లి గ్రామం ఒక గుర్తింపుగా ఉందనే వారు అన్నారు .నూతన గ్రామపంచాయతీ ఏర్పడిన తర్వాతనే మా గ్రామం బలిజపల్లి అభివృద్ధి చెందిందని అన్నారు. జంగమయ్య పల్లె గ్రామంలో విలీనం చేస్తే సహించేది లేదని జోరుగా దీక్షకులం సాగిస్తామని వారు డిమాండ్ చేశారు.ప్రభుత్వం బలిజపల్లి గ్రామాల ప్రజలను అంశాన్ని ఆమోదించి వీలీనం ఉపసంహరించుకోవాలని వారు అన్నారు. వారితో పాటు గిరిజ. సత్య శిలా రెడ్డి. శశివర్ధన్ రెడ్డి. సంజీవరెడ్డి. నాగరాజు తో పాటు గ్రామ యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో నిరసన దీక్షలో పాల్గొన్నారు.



## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**హసన్ పర్తి,తెలంగాణ ముచ్చట్లు:**

క్రిస్మస్ పర్వదినం సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.హనుమకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే నివాస క్యాంప్ కార్యాలయంలో 65వ డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పోలేపాక అశోక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ఎమ్మెల్యే కేక్ కట్ చేసి సోదర,సోదరీ మణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

*** హసన్ పర్తిలో***

హసన్ పర్తి మండలంలోని వివిధ గ్రామాల చర్చిలలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రెండవ డివిజన్ వంగపహాడ్ గ్రామంలోని పునీత అంతోని చర్చిలో జరం ఫాదర్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. అదేవిధంగా హసన్ పర్తి గ్రామంలో యూత్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్ ఆదేశాల మేరకు చర్చిలో దుప్పట్లు పంపిణీ మరియు పెంబర్తి గ్రామంలో దప్పట్లు పంపిణీ చేసి క్యాలండర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు నందిపాక భాస్కర్, హనుమకొండ జిల్లా ఎస్సీ సెల్ సెక్రెటరీ ఎర్ర ప్రకాష్,హసన్ పర్తి మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతి, డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్, వీసం సురేందర్ రెడ్డి, బస్కూరి శ్రీనివాస్,ఆరెల్లి వెంకటస్వామి, పుల్ల రవీందర్, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొర్రె కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## అన్ని మతాల సారాంశం మానవత్వమే.... భట్టి విక్రమార్క

**మధిర, తెలంగాణ ముచ్చట్లు**

అన్ని మతాల సారాంశం మానవత్వమే అని ఏసు ప్రభు బోధించారని డిప్యూటీ సీఎం ఆర్థిక శాఖ మంత్రి విక్రమార్క అన్నారు. క్రిస్టమస్ పండుగను బుధవారం మధిర మండలం బయ్యారం గ్రామంలో సి ఎస్ ఐ చర్చి ఫాదర్ ప్రకాష్ నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలలో డిప్యూటీ సీఎం మల్లుభట్టి విక్రమార్క పాల్గొని కేక్ కట్ చేశారు. ముందుగా క్రిస్మస్ పర్వదినం సందర్భంగా క్రైస్తవ సోదర సోదరీమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ....నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించమని చెప్పిన యేసు క్రీస్తు బోధనలు విశ్వమానవాళికి మార్గదర్శకంగా నిలుస్తాయి. విశ్వ మానవులకు ప్రేమ సౌభాతత్వం పంచిన ఏసుక్రీస్తు మార్గం ప్రతి ఒక్కరికి అనుసరణీయం.అన్ని మతాల సారాంశం మానవత్వమేనని ఆయన ఎంచుకున్న మార్గం అందరికీ దిక్సూచిగా నిలుస్తోంది. శాంతి సందేశాన్ని ఇచ్చిన క్రీస్తు జననం ప్రపంచానికి పెద్దగా పండుగని సాటి మనిషికి మేలు చేయడమే మన ముందున్న ప్రధాన కర్తవ్యం అని ప్రతి ఒక్కరు జీసస్ మాటలు సదా అనుసరించాల్సిన మార్గం. ఏసుక్రీస్తు నేర్పిన మార్గంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం సర్వమత హితంగా పరిపాలన చేస్తుంది. అన్ని మతాల ప్రజల అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం స్థిర సంకల్పంతో కట్టుబడి పని చేస్తుంది. క్రిస్టియన్ మైనారిటీల సర్వతోముఖాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంటుంది. క్రైస్తవ సోదర సోదరీమణులు ఆనందంగా వేడుకగా ఈ పండుగను జరుపుకోవాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను .ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మధిర మండల పట్టణ వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.





## యేసు క్రీస్తు జన్మదినం ప్రపంచానికి పండుగ దినం

- **పాలకుర్తి మండల కేంద్రంలోని చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఎమ్మెల్యే రెడ్డి**

**పాలకుర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

క్రిస్మస్ పండుగ సందర్భంగాపాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి పాలకుర్తి మండల కేంద్రంలోని చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం వారు కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ పండగ శుభాకాంక్షలు తెలిపారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ"**

సర్వ మానవాళికి శాంతి సందేశాన్నిచ్చిన యుగకర్త యేసు క్రీస్తు జన్మదినం ప్రపంచానికి పండుగ దినం క్రిస్మస్ పర్వదినం సందర్భంగా క్రైస్తవ సోదర సోదరీమణులకు నా శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమ మార్గంలో ఎవరి మనసునైనా జయించవచ్చునని తన జీవితం ద్వారా నిరూపించిన క్రీస్తు మార్గంలో నడుస్తూ సాటి మనిషికి మేలు చేయడమే మన ముందున్న కర్తవ్యం ప్రేమ కరుణ సహనం దయ త్యాగ గుణాలను అలవాటు చేసుకుని జీవితాన్ని శాంతిమయం చేసుకుందాం సర్వ మానవాళికి మేలు కలగాలని ప్రభువును ప్రార్థిద్దాం అని అన్నారు.

క్రిస్మస్ పండుగ విశ్వమానవ ప్రేమకు శాంతికి ప్రతీక అని పేర్కొన్నారు. ప్రభువైన యేసు క్రీస్తు బోధనలు మన జీవితాలకు మార్గదర్శకాలు అని ప్రేమ క్షమ ధర్మాలు మనందరికీ స్ఫూర్తి కలిగించాలన్నారు.క్రిస్మస్ పండగ అన్ని వర్గాల ప్రజలను ఏక తాటిపైకి తీసుకురావడం ద్వారా సద్విమర్శను కలిగిస్తుందని వారు అభిప్రాయపడ్డారు. అన్ని మతాల మధ్య సమానత్వం సౌహార్దం పెంపొందించడం తన ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు.

**ఆశీర్వాదం సంకల్పం**

ఈ శుభదినం ప్రజలందరికీ శ్రేయస్సు సంతోషం ఆరోగ్యాన్ని అందించాలని ఆకాంక్షించారు.



## మంద హెచ్చు కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

**-రాష్ట్ర అధ్యక్షులు ఊర ఐలుమల్లు**

**పాలకుర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

ఆర్థికంగా చితికిపోయిన మంద హెచ్చు కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని మంద హెచ్చు కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఊర ఐలుమల్లు ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో శ్రీ గంగాదేవి మందహెచ్చు కళాకారుల సంఘం ఆధ్వర్యంలో జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని సోమేశ్వర ఫంక్షన్ హాల్ లో బుధవారం నిర్వహించిన మందహెచ్చుల కళాకారుల మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఊర ఐలు మల్లు మాట్లాడుతూ"తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ లో ఉన్న మంద హేచ్చు కళాకారులను ఆదుకోవాలని కళాకారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని అన్నారు. అదేవిధంగా కళాకారుల పింఛన్ ఇవ్వాలని కళాకారులకు రుణాలు మంజూరు చేయాలని కోరారు. మంద హెచ్చు కళాకారులను గుర్తించి అన్ని విధాల ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో దాదాపు 11 బృందాలకు చెందిన 120 మంది కళాకారులు పాల్గొని తమ ఆటపాటలతో పలువురిని అలరింపజేశారు. అనంతరం పాలకుర్తి పట్టణ కేంద్రానికి చెందిన కుల పెద్ద పెద్దగొల్ల సలేంద్ర సోమన్న చేతుల మీదుగా కళాకారులను సర్టిఫికెట్లు మేమేంటోలు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మందహేచ్చు కళాకారులు ఊర పెద్ద ఐలుమల్లు ఊర సోమల్లు కిన్నెర పరుశరాములు ఊర సంపత్ ఊర మత్స్యగిరి కడెం యాకూబ్ పాషా కిన్నెర యాకయ్య కడెం యాకన్న ఊర యాకమల్లు కడెం రామ్మూర్తి ఊర కొండలు కడెం రాములు కడెం కుమార్ కిన్నెర యాకమల్లు ఊర గట్టుమల్లు కిన్నెర మహేందర్ ఊర పెద్ద మచ్చగిరి కడెం వెంకట నర్సు తదితరులు పాల్గొన్నారు.



## బెతెల్ ప్రార్థన మందిరంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**ముదిగొండ, తెలంగాణ ముచ్చట్లు:**

మండల పరిధిలోని పెద్దమండవ గ్రామంలో బుధవారం బెతేల్ ప్రార్థన మందిరం లో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మందిరంలో తెల్లవారు జాము నుంచి ప్రత్యేక ప్రార్థనలు చేసి,కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు జరిపారు. ముదిగొండ మండలంలోని పాస్టర్ల సంఘానికి చైర్మన్ అయిన దానేల్ (పాస్టర్) చేతుల మీదగా ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు అంగరంగ వైభవంగా వేడుకలు చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రకార్,జేరాజు ,బూసి రమేష్,వీరబాబు,వీరయ్య,శ్రీను,కొండా ,సంఘవిశ్వాసులు, తదితరులు పాల్గొనడం జరిగినది....

## బెదిరింపులకు పాల్పడి డబ్బులు డిమాండ్ చేస్తున్న విలేకరిపై కేసు నమోదు

- **బోనకల్లు ఎస్సై మధుబాబు**

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**


బెదిరింపులకు పాల్పడి డబ్బులు డిమాండ్ చేస్తున్న తేనే వెంకటి (విలేకరి) పై బోనకల్ మండలం గోవిందపురం ఎల్ గ్రామానికి చెందిన ఉమ్మినేని రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు బోనకల్లు ఎస్సై మధుబాబు తెలిపారు. డిసెంబర్ 20 న సత్తుపల్లి కోర్టు పనిపై తన సహచరులతో వెళ్తున్న సమయంలో కోర్టు కు వెళ్లకుండా అడ్డు పడేందుకు గోవిందపురం ఎల్ గ్రామానికి చెందిన మాదినేని వీరభద్రరావు ప్రోత్సాహంతో యర్రబోయిన సాయిచరణ్ అనే వ్యక్తి ఉద్దేశపూర్వకంగా గొడవ పడేందుకు తవ ద్విచక్రవాహనం అడ్డు పెట్టి అసభ్యకరమైన భాషలో దుర్భాషలాడరని, ఇది ఇలా ఉండగా మరుసటి రోజు డిసెంబర్ 21 ఉదయం 10.00 గంటల సమయములో అదే మండలానికి చెందిన రిపోర్టర్ తెనే వెంకటి అనే వ్యక్తి ఉమ్మినేని రమేష్ ఇంటికి వచ్చి 50 వేలు డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశాడని, ఇవ్వకుంటే నీ అంతుమాస్తా అని బెదిరించినాడని, దీనిని దృష్టిలో పెట్టుకొని యర్రబోయిన సాయి చరణ్ అనే వ్యక్తిని తుపాకి బెదిరించానని ఎటువంటి ఆధారాలు లేకుండా తప్పుడు రాతలు వ్రాసి నాదగ్గర దౌర్జన్యముగా డబ్బులు గుంజాలని భౌతికంగా అంతమొందించాలని గ్రామస్తులను రెచ్చగొడుతూ... తప్పుడు వార్తలు వ్రాస్తున్న తేనే వెంకటి పై చర్యలు తిసుకోవాలని, అదేవిధంగా కోర్టు కు వెళ్లే సమయంలో ఇబ్బందులు గురి చేసిన మాదినేని వీరభద్రరావు,యర్రబోయిన సాయిచరణ్ చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



## పెద్ద అంబర్ పేట్ ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**పెద్ద అంబర్ పేట్, తెలంగాణ ముచ్చట్లు:**

ఘనంగా క్రిస్మస్ పర్వదిన సందర్భంగా పాస్టర్ దంపతులు రోజా రమేష్ ఆహ్వానం మేరకు , పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీలోని 9వ వార్డులో గల బిలివర్ ఈస్టర్న్ చర్చ్ లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న దండెం రాంరెడ్డి,పాస్టర్లు మరియు స్థానిక కౌన్సిలర్ తో కలిసి క్రిస్మస్ కేకును కట్ చేసి అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసి క్రైస్తవ సోదర సోదరీమణులకు తన చేతుల మీదుగా నూతన వస్త్రాలు, బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ చల్లూరి మురళీధర్ రెడ్డి , పాస్టర్స్ సంఘం అబ్దుల్లాపూర్ మెట్ చైర్మన్ జయకుమార్ , దైవజనులు సుజాత , పాస్టర్ సైమన్ , శ్రీనివాస్ రెడ్డి , తాతరావు , కృష్ణ, నగేష్, మోషే, విజయ్, రాజు, రాజ, జగన్, మల్లికార్జున్, విజయకుమార్, యోహాను, రవికిరణ్, శ్రీను, అబ్రహం, లక్ష్మణ్, వీరాస్వామి, రూపక్ , భాస్కర్, నవీన్, కిరణ్, రోహిత్, వికాస్, సురేష్, గణేష్ మరియు క్రైస్తవ సోదర సోదరీమణులు పాల్గొన్నారు.



# ఘోర విమాన ప్రమాదం

- 38 మంది మృతి

**ఇంటర్నెట్ డెస్క్,తెలంగాణ ముచ్చట్లు:**
కజకిస్థాన్‌లో అజర్‌బైజాన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన ఓ ప్రయాణికుల విమానం అక్టౌ సమీపంలో కుప్పకూలిపోయింది. ఈ ఘటనలో 38 మంది మృతి చెందారని, మిగిలిన 29 మంది సురక్షితంగా బయటపడ్డారని కజకిస్థాన్ ప్రభుత్వాధికారులు తెలిపారు. ప్రమాదం జరిగిన సమయంలో విమానంలో ఐదుగురు సిబ్బంది సహా, 67 మంది ప్రయాణికులు ఉన్నారని కజకిస్థాన్ అత్యవసర మంత్రిత్వశాఖ తెలిపింది.అజర్‌బైజాన్‌లోని బాకు నుంచి బయల్దేరిన ప్రయాణికుల విమానం రష్యా రిపబ్లిక్ చెచెన్యా రాజధాని గ్రోజ్నీ వైపు వెళ్తుండగా ప్రమాదానికి గురైంది. గ్రోజ్నీలోని దట్టమైన మంచు కారణంగా దానిని దారి మళ్లించారు. ఈ క్రమంలోనే అక్టౌ ఎయిర్‌పోర్ట్‌లో ఎమర్జెన్సీ ల్యాండింగ్‌కు ప్రయత్నిస్తూ ప్రమాదవశాత్తు కూలిపోయింది. ఈ ప్రమాదానికి ముందు విమానం పలుమార్లు గిరగిరా తిరిగి, నేల కూలిందని స్థానిక మీడియా కథనాలు పేర్కొన్నాయి. దాంతో మంటలు చెలరేగినట్లు తెలిపాయి.

**పక్షి ఢీకొట్టడమే కారణమా?**
తొలుత ఈ విమానాన్ని ఓ పక్షి ఢీకొనడం వల్ల పైలట్లు అత్యవసరంగా ల్యాండింగ్‌కు ప్రయత్నించినట్లు రష్యా ఏవియేషన్ వాచ్‌డాగ్‌ను ఉటంకిస్తూ రాయిటర్స్ వార్తా సంస్థ కథనం ప్రచురించింది. అయితే విమానంలోని కీలకమైన కంట్రోల్స్, బ్యాకప్ సిస్టమ్స్ విఫలమైనట్లు గుర్తించి ల్యాండింగ్‌కు ప్రయత్నిస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు ఇంటర్‌ఫాక్స్ న్యూస్ ఏజెన్సీ వెల్లడించింది.

**నిపుణులు ఏమంటున్నారు?**
అజర్‌బైజాన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన ఫ్లైట్ జే28243లో కీలకమైన వ్యవస్థలు విఫలం కావడం వల్లే ప్రమాదం జరిగిందని నిపుణులు అనుమానిస్తున్నారు. ఈ విమానం బాకు నుంచి రష్యాలోని చెచెన్ ప్రాంతానికి చెందిన గ్రోజ్నికి ప్రయాణిస్తుండగా కజకిస్థాన్‌లోని అక్టౌలో కూలిపోయిన విషయం తెలిసిందే. ఇది వేగంగా కిందికి దూసుకొచ్చి నేలను ఢీకొని ముక్కలుగా విరిగిపోయింది. కొన్ని భాగాలు పూర్తిగా దగ్ధమైనట్లు ప్రమాదానికి సంబంధించిన వీడియోల్లో స్పష్టంగా ఉంది.



# అఫ్గాన్‌పై పాక్ వైమానిక దాడులు

- 46 మంది మృతి

**తెలంగాణ ముచ్చట్లు సెంట్రల్ డెస్క్**
అఫ్గానిస్థాన్‌పై పాకిస్థాన్ చేసిన వైమానిక దాడుల్లో 46 మంది మృతి చెందినట్లు తాలిబన్ ప్రభుత్వం వెల్లడించింది. ఇందులో మహిళలు, చిన్నారులు కూడా ఉన్నారని తెలిపింది. ఈ దాడులకు ప్రతీకారం తీర్చుకుంటామని హెచ్చరించింది.తూర్పు పక్తికా ప్రావిన్స్‌లోని బార్మల్ జిల్లాలో నాలుగు గ్రామాలే లక్ష్యంగా పాక్ వైమానిక దాడులు జరిపింది. ఈ దాడుల్లో 46 మంది చనిపోగా, మరో ఆరుగురు చిన్నారుల పరిస్థితి విషమంగా ఉందని తాలిబన్ అధికార ప్రతినిధి జబీహుల్లా ముజాహిద్ పేర్కొన్నారు. ఈ ఘటనను అనాగరిక చర్యగా తాలిబన్ రక్షణ శాఖ పేర్కొంది. వీటికి పాల్పడిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించింది. ఈ దాడుల్లో వజీరిస్థానీ శరణార్థులే ఎక్కువగా మరణించినట్లు తెలుస్తోంది.అఫ్గాన్‌ను తాలిబన్లు ఆక్రమించుకున్న తర్వాత సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇటీవల తమ దేశంలో జరిగిన పలు ఉగ్రదాడులకు తాలిబన్లే కారణమని పాకిస్థాన్ ఆరోపిస్తోంది. అయితే ఈ ఆరోపణలను తాలిబన్ వర్గాలు ఖండిస్తున్నాయి.

**ఇదేం కొత్తకాదు!**
వాస్తవానికి మార్చి నెలలోనూ అఫ్గాన్‌పై పాక్ వైమానిక దాడులు చేసింది. తాజాగా మరోసారి ఈ దాడులకు పాల్పడింది. అయితే, వీటిపై పాక్ అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయకపోవడం గమనార్హం.



# పులుల ఇలాఖా.. ప్రహరీ లేని పాఠశాల!

**హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:**
పెద్దపులి సంచారం నేపథ్యంలో అటవీ సమీప ప్రాంతవాసులు నిత్యం బిక్కుబిక్కుమంటూ కాలం వెల్లదీస్తున్నారు. కాగజ్‌నగర్, సిర్పూర్(టి), చింతలమానెపల్లి, పెంచికల్‌పేట్, బెజ్జూరు మండలాల్లోని అటవీ ప్రాంతాల్లో బెబ్బులుల కదలికలు ఎక్కువగా ఉన్నాయి. గత నెలలో పత్తి తీసేందుకు వెళ్లిన మహిళపై దాడి చేసి హతమార్చగా, మరుసటి రోజు మరొకరిని తీవ్రంగా గాయపర్చిన విషయం విదితమే. కాగజ్‌నగర్ అటవీ డివిజన్ పరిధిలోని పలు పాఠశాలలు, గురుకులాలు అటవీ ప్రాంతానికి సమీపంలో ఉన్నాయి. వీటికి ప్రహరీలు లేక విద్యార్థులు, ఉపాధ్యాయులు భయాందోళనకు గురవుతున్నారు. అధికారులు, పాలకులు స్పందించి అటవీ సమీపంలోని పాఠశాలలకు భద్రత చర్యలు చేపట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఇది గన్నారంలోని గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలకళాశాలలో నిలిచిన ప్రహరీ నిర్మాణం. దీనికి సమీపంలోనే పెద్దపులి కదలికలు ఉంటున్నాయి. భయంతో విద్యార్థినులను బయటకు పంపకుండా గదుల్లోనే వ్యాయామం చేయిస్తున్నట్లు ప్రిన్సిపల్ రమ్య కృష్ణ తెలిపారు. ప్రహరీ అర్ధాంతరంగా నిలిచిన విషయంపై ఇటీవల ఎమ్మెల్యే హరీశ్‌బాబుకు విన్నవించినట్లు తెలిపారు. కాగజ్‌నగర్ మండలంలోని గన్నారం మహాత్మాజ్యోతిబా పులే బాలికల గురుకుల పాఠశాలకళాశాలకు విశాలమైన భవనాలున్నాయి. కానీ ప్రహరీ లేదు. వ్యాఘ్రం భయంతో విశ్రాంతి సమయంలో విద్యార్థినులను గదుల్లోనే ఉండేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకుంటున్నారు. గత నెలలో మహిళను హతమార్చిన స్థలానికి ఈ పాఠశాల కేవలం 5 కిలోమీటర్ల దూరంలోనే ఉండటంతో.. నిత్యం భయం గుప్పిట్లో కాలం వెళ్లదీస్తున్నారు.
ఇది చింతలమానెపల్లి మండలంలోని శివపల్లి పాఠశాల. గ్రామానికి వెలుపల అటవీ ప్రాంతానికి చేరువలో ఉన్న దీనికి ప్రహరీ లేదు. పులుల కదలికలు ఉన్నట్టు సమాచారం అందిన ప్రతిసారి ఉపాధ్యాయులు, విద్యార్థులు భయపడుతున్నారు. కాగజ్‌నగర్ మండలంలోని కడంబా ప్రాథమికోన్నత పాఠశాల.. గ్రామానికి కిలోమీటరు దూరంలో అడవిని ఆనుకొని ఉంది. పాఠశాలకు ప్రహరీ లేదు. కడంబా అటవీ ప్రాంతం దట్టమైన చెట్లతో, పులుల స్థావరానికి అనుకూలంగా మారడంతో.. వాటి కదలికలు అధికంగా ఉంటున్నాయి. ఇటీవలి వరుస ఘటనల నేపథ్యంలో విద్యార్థులను పాఠశాలకు పంపించడానికి తల్లిదండ్రులు జంకుతున్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు.

# అంతరిక్షంలో క్రిస్మస్ వేడుకలు

- సునీతా విలియమ్స్ ఫుల్ ఖుష్

**ఇంటర్నెట్ డెస్క్,తెలంగాణ ముచ్చట్లు:**
అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)లో సునీతా విలియమ్స్, ఇతర వ్యోమగాములు క్రిస్మస్ వేడుకలు చేసుకున్నారు. సునీతా విలియమ్స్ సహా ఇతర వ్యోమగాములు సందేశం ఇచ్చారు. అందుకు సంబంధించిన వీడియోను నాసా పోస్టు చేసింది.
ఈ ఏడాది జూన్‌లో ఐఎస్ఎస్‌కు వెళ్లిన సునీతా విలియమ్స్, బుచ్ విల్‌మోర్ వ్యోమనౌకలో సాంకేతిక సమస్యలతో అక్కడే చిక్కుకుపోయారు. వచ్చే ఏడాది మార్చి చివర్లో లేదా ఏప్రిల్ తొలి వారంలో వారు భూమిని చేరుకునే అవకాశముందని ఇటీవల నాసా వెల్లడించింది. సునీత, విల్‌మోర్ 8 రోజుల మిషన్‌లో భాగంగా జూన్ 6న బోయింగ్ స్టార్‌లైనర్ క్యాప్సుల్‌లో అంతరిక్ష కేంద్రానికి వెళ్లారు. వాస్తవానికి జూన్ 14వ తేదీనే వీరిద్దరూ భూమికి తిరిగి రావాల్సిఉంది. అయితే, వ్యోమనౌకలో హీలియం లీకేజీ కారణంగా సాంకేతిక సమస్యలు



ఎదురై వారు అంతరిక్షంలోనే చిక్కుకుపోయారు.

**మార్చి కంటే ముందు జరిగే అవకాశాలు లేవ్!**
ఈ క్రమంలోనే స్పేస్‌ఎక్స్ క్రూ9 అనే మిషన్‌ను ప్రయోగించింది. అందులో ఇద్దరు హాగ్, గోర్బునోవ్ వ్యోమగాములు ఉన్నారు. కాగా, అంతరిక్షంలో చిక్కుకున్నవారిని తిరిగి భూమి మీదకు తీసుకొచ్చేందుకు రెండు సీట్లు ఖాళీగా పంపించారు. ఇది సెప్టెంబరులోనే అంతరిక్ష కేంద్రానికి చేరుకుంది. దీంతో నలుగురు ఫిబ్రవరిలో తిరిగి వస్తారని నాసా తొలుత ప్రకటించింది. అయితే, క్రూ9 సిబ్బందిని రిలీవ్ చేసేందుకు వెళ్లే క్రూ10 ప్రయోగం మార్చి కంటే ముందు జరిగే అవకాశాలు కన్పించడం లేదు.

**ముచ్చటగా మూడోసారి!**
దీంతో సునీతా విలియమ్స్, బుచ్ విల్‌మోర్ ఆలోగా భూమి పైకి తిరిగొచ్చే అవకాశాలు లేవని తెలుస్తోంది. కాగా సునీతా విలియమ్స్‌కు ఇది ముచ్చటగా మూడో రోదసి యాత్ర. గతంలో ఆమె 2006, 2012లో ఐఎస్ఎస్‌కు వెళ్లారు. మొత్తం 50 గంటల 40 నిమిషాల పాటు స్పేస్‌వాక్ నిర్వహించారు. 322 రోజుల పాటు అంతరిక్షంలో గడిపారు. ఐఎస్ఎస్‌లో ఓసారి మారథాన్ కూడా చేశారు. ఈసారి అంతరిక్ష కేంద్రంలోకి వెళ్లగానే ఆమె ఆనందంతో డ్యాన్స్ చేసిన వీడియో వైరల్ అయ్యింది.



# అన్నా యూనివర్సిటిలో దారుణం

**ఇంటర్నెట్ డెస్క్,తెలంగాణ ముచ్చట్లు:**
తమిళనాడులోని ప్రతిష్ఠాత్మక అన్నా యూనివర్సిటీ కాంపస్‌లో దారుణం జరిగింది. ఓ ఇంజినీరింగ్ విద్యార్థినిని ఇద్దరు దుండగులు కలిసి అత్యాచారం చేశారు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదులో ఈ ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది.బాధితురాలు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం, 'డిసెంబర్ 23 రాత్రి బాధితురాలు, ఆమె స్నేహితుడు కలిసి అన్నా యూనివర్సిటీ క్యాంపస్‌లో కలిసి మాట్లాడుకుంటున్నారు. ఇంతలో ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి, ఆమె స్నేహితుడిని దారుణంగా కొట్టి బయటకు తరిమేశారు. తరువాత వారిద్దరూ కలిసి ఆమెను దారుణంగా అత్యాచారం చేశారు. తరువాత ఆమెకు సంబంధించిన అభ్యంతరకరమైన (నగ్న) ఫొటోలను తమ సెల్‌ఫోన్‌తో తీశారు. పోలీసులకు ఫిర్యాదు చేస్తే, ఆ ఫొటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తామని బెదిరించారు. తరువాత ఆమెను అక్కడే వదిలేసి వెళ్లిపోయారు.' అయినప్పటికీ ఆమె భయపడకుండా మరుసటి రోజు తన స్నేహితుడితో కలిసి పోలీసు స్టేషన్‌కు వెళ్లి స్వయంగా ఫిర్యాదు చేశారు.

**ఓ నిందితుడు అరెస్ట్**
బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదుతో రంగంలోనికి దిగిన పోలీసులు భారతీయ న్యాయ సంహిత, సెక్షన్ 64 ప్రకారం రేప్ కేస్ నమోదు చేశారు. సీసీటీవీ ఫుటేజ్ సాయంతో ఓ నిందితుని ఇప్పటికే పట్టుకున్నారు. 37 ఏళ్ల వయస్సున్న ఆ నిందితుడు పేవ్‌మెంట్‌పై బిర్యానీ విక్రయిస్తుంటాడని పోలీసులు పేర్కొన్నారు. పరారీలో ఉన్న మరో నిందితుడి కోసం 4 స్పెషల్ టాస్క్ ఫోర్స్ బృందాలు ముమ్మరంగా గాలిస్తున్నాయి.

**తమిళనాడులో లా అండ్ ఆర్డర్ ఉన్నాయా?**
ఈ అత్యాచార ఘటనపై తమిళనాడు ప్రభుత్వాన్ని విపక్షాలు దుయ్యబట్టాయి. మాజీ ముఖ్యమంత్రి ఎలప్పాడి పళనిస్వామి ఈ అత్యాచార ఘటనను తీవ్రంగా ఖండించారు. తమిళనాడు నడిబొడ్డులో ఉన్న అన్నా యునివర్సిటీలో ఇలాంటి ఘటన జరగడం సిగ్గుచేటన్నారు. దిల్లీలో నిర్భయ అత్యాచారం జరిగిన 12 ఏళ్ల తరువాత, తమిళనాడులో ఇలాంటి ఘటన జరిగిందని, ఇది రాష్ట్రంలో శాంతి, భద్రతలు ఎంతగా క్షీణించాయో తెలియజేస్తుందని అన్నారు.తమిళనాడు బీజేపీ నాయకుడు అన్నామలై ఎక్స్ వేదికగా ఈ అత్యాచార ఘటనను తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనకు తమిళనాడు ముఖ్యమంత్రి బాధ్యత వహించాలని, బాధితురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

**వెల్లువెత్తిన నిరసనలు**
ఈ అత్యాచార ఘటనను ఖండిస్తూ యూనివర్సిటీ క్యాంపస్‌లో విద్యార్థి సంఘాలు నిరసన చేపట్టారు. బాధితురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.



# ఒడిశా గవర్నర్‌గా కంభంపాటి హరిబాబు

**ఇంటర్నెట్ డెస్క్,తెలంగాణ ముచ్చట్లు:**
జోరం గవర్నర్‌గా ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కంభంపాటి హరిబాబును ఒడిశా గవర్నర్‌గా కేంద్రప్రభుత్వం నియమించింది. ఆయన స్థానంలో కేంద్ర మాజీమంత్రి జనరల్ వీకే సింగ్ మిజోరం గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించనున్నారు. కేంద్ర ప్రభుత్వం మొత్తం 5 రాష్ట్రాలకు నూతన గవర్నర్లను నియమించింది. ముగ్గురిని ఒక రాష్ట్రం నుంచి మరోచోటకు బదిలీ చేయగా ఇద్దరిని కొత్తగా నియమించింది. ఈ మేరకు రాష్ట్రపతి కార్యాలయం మంగళవారం రాత్రి పత్రికా ప్రకటన విడుదల చేసింది.ఏపీ బీజేపీ అధ్యక్షుడిగా, విశాఖపట్నం ఎంపీగా పని చేసిన హరిబాబు 2021 నవంబరు 6న మిజోరం గవర్నర్‌గా నియమితులయ్యారు. సెప్టెంబరులో ఆయన తీవ్ర అనారోగ్యానికి గురై హైదరాబాద్‌లో చికిత్స పొంది కోలుకున్నారు. అనారోగ్యం కారణంగా ఆయన విధులకు హాజరుకాలేని పరిస్థితి ఉండటంతో త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డికి కొన్నాళ్లు ఆ రాష్ట్ర అదనపు బాధ్యతలు అప్పగించారు. కంభంపాటి ఇటీవలే అనారోగ్యం నుంచి కోలుకుని తిరిగి మిజోరం గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో ఉంచుకొనే సరిహద్దు రాష్ట్రం ఒడిశాకు బదిలీ చేసినట్లు తెలుస్తోంది.జనరల్ వీకే సింగ్ 2014, 2019 లోక్‌సభ ఎన్నికల్లో గెలిచి కేంద్రమంత్రిగా పనిచేశారు. 2024 ఎన్నికల్లో బీజేపీ నాయకత్వం ఆయనకు టికెట్ ఇవ్వలేదు. అందుకు బదులుగా ఇప్పుడు గవర్నర్ బాధ్యతలు కట్టబెట్టింది. మరోవైపు ప్రస్తుతం ఒడిశా గవర్నర్‌గా ఉన్న రఘుబర్‌దాస్ రాజీనామా చేశారు. కేంద్ర హోంశాఖ మాజీ కార్యదర్శి అజయ్‌కుమార్ భల్లాను మణిపుర్ గవర్నర్‌గా కేంద్ర ప్రభుత్వం నియమించింది. ప్రస్తుతం ఆ రాష్ట్ర గవర్నర్‌గా ఉన్న అనసూయ ఉయికె పదవీకాలం ఈ ఏడాది జులై 30వ తేదీతో ముగియగా అప్పటి నుంచి ఆ బాధ్యతలను అస్సాం గవర్నర్ లక్ష్మణ్‌ప్రసాద్ ఆచార్య నిర్వర్తిస్తున్నారు. 2019 నుంచి 2024 ఆగస్టు వరకు సుదీర్ఘకాలం కేంద్రహోంశాఖ కార్యదర్శిగా పనిచేసిన భల్లాకు మణిపుర్ పరిస్థితులపై పూర్తి అవగాహన ఉంది. మరోవైపు కేరళ గవర్నర్‌గా ఉన్న ఆరిఫ్ మహమ్మద్‌ఖాన్‌ను బిహార్‌కు, అక్కడ గవర్నర్‌గా ఉన్న రాజేంద్రవిశ్వనాథ్ ఆర్లేకర్‌ను కేరళకు కేంద్రప్రభుత్వం బదిలీ చేసింది.



# జన్వాడ ఫాంహౌస్ కేసు

**హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:**
జన్వాడ ఫాంహౌస్ కేసులో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. ఫాంహౌస్‌లో పార్టీకి హాజరైన వారిలో కొందరిని పోలీసులు విచారించారు. మరికొంత మంది సాక్షులను త్వరలో విచారించనున్నారు. ఇప్పటికే విజయ్ మద్దూరి బ్లడ్ శాంపిల్స్‌ను ఎఫ్ఎస్ఎల్‌కు పంపించిన మోకిలా పోలీసులు నివేదిక వచ్చిన తర్వాత చర్యలు తీసుకోనున్నారు

**ఒక్కరికి డ్రగ్స్ పాజిటివ్:** జన్వాడలోని రాజ్‌పాకాల ఫామ్‌హౌస్‌లో పార్టీ నిర్వహిస్తున్నట్లు వచ్చిన సమాచారంతో ఎస్‌వోటీ పోలీసులు దాడులు చేశారు. భారీ శబ్దాలతో పార్టీ నిర్వహిస్తున్నట్లు తెలవగా పోలీసులు తనిఖీలు చేశారు. పార్టీలో పాల్గొన్న 24 మందికి డ్రగ్స్ పరీక్షలు నిర్వహించగా, విజయ్ మద్దూరి అనే వ్యక్తికి కొకైన్ తీసుకున్నట్లు తేలింది. దీంతో ఎన్‌డీపీఎస్ యాక్ట్ కింద పోలీసులు కేసు నమోదు చేశారు. తనిఖీల్లో పోలీసులు కర్ణాటక, విదేశీ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.
'డ్రగ్స్ ఎలా వచ్చాయి? ఎవరు సరఫరా చేశారు?'
జన్వాడ ఫామ్‌హౌస్ కేసులో విజయ్ మద్దూరి విచారణ
ఈ కేసులో ఏ1గా కేటీఆర్ బావమరిది రాజ్ పాకాల, ఏ2గా విజయ్ మద్దూరిని చేర్చినట్లు ఎక్సైజ్ సీఐ శ్రీలత తెలిపారు. అయితే డ్రగ్స్ పాజిటివ్ వచ్చిన విజయ్‌ను పోలీసులు విచారించారు. ఎవరి దగ్గర నుంచి డ్రగ్స్ కొనుగోలు చేశారని ప్రశ్నించినట్లు తెలిసింది. దీపావళి సందర్భంగా నిర్వహించిన ఈ పార్టీలో తన వద్ద ఉన్న డ్రగ్స్‌ను పార్టీలో వినియోగించాలని రాజ్ పాకాల ప్రోత్సహించినట్లు విజయ్ మద్దూరి అంగికరించినట్లు పోలీసులు తెలిపారు.

**నివేదిక ప్రకారం చర్యలు :** పోలీసుల విచారణ అనంతరం ఆయన మోకిలా పోలీసుల ఎదుట హాజరయ్యారు. పార్టీలో మాదకద్రవ్యాలు ఎక్కడి నుంచి వచ్చాయి? మీకు సరఫరా చేసింది ఎవరు? ఇప్పటివరకు ఎన్నిసార్లు డ్రగ్స్ తీసుకున్నారు? అనే కోణంలో పోలీసులు విజయ్ మద్దూరిని ప్రశ్నించినట్లు తెలిసింది. దీనిపై దర్యాప్తు చేస్తున్న మోకిలా పోలీసులు పార్టీకి హాజరైన కొందరిని విచారించారు. మరికొంతమంది సాక్షులను త్వరలో విచారించనున్నారు. సాక్షుల విచారణ అనంతరం దీనిపై పూర్తిస్థాయిలో ఎఫ్ఐఆర్ దాఖలు చేయనున్నారు. వీలైనంత త్వరగా సాక్షులను విచారించాలని దర్యాప్తు అధికారులు భావిస్తున్నారు. ఆ తరువాతే పోలీసుల కార్యచరణపై స్పష్టత రానుంది.



## ఒక్కగానొక్క కొడుకుపై ఎన్నో ఆశలు

# హిజ్రా ఎంట్రీతో మారిన సీన్

**హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:**
అల్లారు ముద్దుగా పెంచి పెద్ద చేసిన కుమారుడు హిజ్రాతో సన్నిహితంగా ఉంటున్నాడని తెలిసి ఆ తల్లిదండ్రులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. చేతికి అందివచ్చిన కుమారుడు ఉన్నప్పటికీ పోస్టుమార్టం గదిలో అనాథ శవాల మాదిరిగా వారిని ఉన్న వారిని చూసిన వారంతా కన్నీళ్లు పెట్టుకున్నారు. ఈ విషాద ఘటన ఆంధ్రప్రదేశ్‌లోని నంద్యాలలో చోటుచేసుకుంది. దీనికి సంబంధించిన వివరాలను పోలీసులు వెల్లడించారు.ఒక్కగానొక్క కుమారుడు కావడంతో ఏ కష్టమూ తెలియకుండా పెంచారు. ఆస్తులు లేకున్నప్పటికీ పూలు అమ్ముకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటూ కుమారుడిని ఇంజినీరింగ్ (బీటెక్) దాకా చదివించారు. అతడికి చదువు అబ్బకపోవడంతో అతడి కోరిక మేరకు ఓ ఆటో కొనిచ్చారు. రోజూ ఆటో నడుపుతున్నటువంటి అతడి ఆలోచనలు, అభిరుచులను మాత్రం ఆ తల్లిదండ్రులు గుర్తించలేకపోయారు. ఆటో నడుపుతున్న క్రమంలోనే యువకుడికి హిజ్రాలతో ఏర్పడిన పరిచయం చెడు స్నేహానికి దారి తీసింది.

**హిజ్రాలు తరచూ ఇంటికి రావడంతో :** హిజ్రాలు తరచూ అతడి ఇంటికి కూడా రావడం ప్రారంభించారు. ఈ విషయం ఆలస్యంగా తెలుసుకున్న తల్లిదండ్రులు ఇదేం పని అంటూ కుమారుడిని నిలదీశారు. అలాంటి చెడు అలవాట్లు మానుకోవాలని, పెళ్లి చేసుకుని తమకు ఆసరాగా ఉండాలని కుమారుడికి ఎంతో ప్రాథేయపడ్డారు. ఈ క్రమంలో తల్లిదండ్రులతో కుమారుడికి పలుమార్లు వాగ్వాదం జరిగేది. కొన్నాళ్లుగా కుమారుడికి కౌన్సిలింగ్ ఇప్పించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ఇదిలా ఉండగా తనకు స్నేహితులే ముఖ్యమని కుమారుడు తేల్చిచెప్పడంతో ఆ తల్లిదండ్రుల గుండె పగిలినంత పనైంది.

**ఎవరికీ చెప్పుకొనలేక మరణమే శరణమని :**
ఎవరి కోసమైతే జీవితాన్ని ధారపోశామో, ఎవరి కోసం రెక్కలు ముక్కలు చేసుకున్నామో అతడే చీదరించుకోవడంతో అనుక్షణం ఆ తల్లిదండ్రులు కన్నీరుమున్నీరయ్యారు. ఒక్కగానొక్క కుమారుడికి ఉన్నంతలో ఘనంగా వివాహం చేయాలని, మనవళ్లు, మనవరాళ్లతో ఆడుకోవాలనుకున్న వారి కలల కల్లలయ్యాయి. ఇవే ఆలోచనలతో తీవ్ర మానసిక క్షోభకు లోనయ్యారు. తమ సమస్యలను ఎవరికీ చెప్పుకోలేక, ఎలా పరిష్కారమవుతుంతో తెలియక మరణమే ప్రత్యామ్నాయం అని చివరకు నిర్ణయించుకున్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU
ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# మానవ అక్రమ రవాణా.. కెనడా కాలేజీలపై ఈడీ నిఘా



**ఇంటర్నెట్ డెస్క్,తెలంగాణ ముచ్చట్లు:**

సరిహద్దుల నుంచి అమెరికా )లోకి భారతీయులను అక్రమంగా తరలించేందుకు సంబంధించి డబ్బులు చేతులుమారిన మనీలాండరింగ్ కేసులపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దర్యాప్తు చేస్తోంది. ఇందులోభాగంగా కెనడాలోని కొన్ని కాలేజీలు, భారత సంస్థల పాత్రపై విచారణ చేపట్టినట్లు దర్యాప్తు సంస్థ వెల్లడించింది. 2022 జనవరి 19న గుజరాత్‌కు చెందిన ఓ కుటుంబం కెనడా సరిహద్దు నుంచి అక్రమంగా అమెరికాలోకి ప్రవేశిస్తున్న సమయంలో తీవ్రమైన శీతల వాతావరణం కారణంగా మరణించిన విషయం తెలిసిందే. ఈ కేసును ఆధారంగా చేసుకొని ఈడీ దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు భవేష్ పటేల్‌తో పాటు మరికొందరిపైనా మనీలాండరింగ్ చట్టం కింద ఈడీ కేసు నమోదు చేసింది.

నిందితులు మానవులను అక్రమంగా తరలించే సంస్థలతో కలిసి కుట్ర పన్ని.. భారత ప్రజలకు మాయమాటలు చెప్పి వారిని దేశ సరిహద్దులు దాటిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. అలాంటివారిని కెనడా మీదుగా అమెరికాకు అక్రమంగా తరలిస్తున్నారని తెలిపారు. ఇందుకోసం కెనడా, అమెరికా విశ్వవిద్యాలయాల్లో ఉన్నత విద్యను అభ్యసించాలని, విదేశాల్లో స్థిరపడాలని కోరుకునే భారతీయులను ట్రాప్ చేస్తున్నట్లు తమ దర్యాప్తులో కనుగొన్నామన్నారు. ఈ వ్యవహారంలో ఒక్కో వ్యక్తి నుంచి రూ.55 రూ.60 లక్షల వరకు వసూలుచేసినట్లు వెల్లడించారు. కానీ, విద్యార్థి వీసాపై కెనడాకు వెళ్లినవారు అక్కడి విశ్వవిద్యాలయాల్లో చేరట్లేదన్నారు. దీంతో కాలేజీలు వారి నుంచి తీసుకున్న అడ్మిషన్ ఫీజును తిరిగి ఆయా వ్యక్తుల ఖాతాల్లో జమ చేసేవారని తెలిపారు. అలా వెళ్లినవారు చట్టవిరుద్ధంగా కెనడా యూఎస్ సరిహద్దును దాటుతున్నారని తెలిపారు. దీనికి సంబంధించిన సమాచారం కోసం ఈ కేసులో ముంబయి, నాగ్‌పుర్, గాంధీనగర్ వంటి 8 ప్రదేశాల్లో సోదాలు చేపడుతున్నట్లు ఏజెన్సీ తెలిపింది. విదేశాల్లోని యూనివర్శిటీల్లో భారతీయులకు ప్రవేశం ఇప్పించడానికి ముంబయి, నాగ్‌పుర్ ఉన్న రెండు సంస్థలు పని చేస్తున్నట్లు గుర్తించామని అధికారులు పేర్కొన్నారు. వీరు ఏటా దేశంలోని వివిధ కళాశాలల నుంచి సుమారు 35వేల మంది విద్యార్థులను దేశం దాటిస్తున్నారని తెలిపారు.



## పక్షిని ఢీకొనడంతోనే విమానం కూలిందా..?

**ఇంటర్నెట్ డెస్క్,తెలంగాణ ముచ్చట్లు:**

అజర్ బైజన్ ఎయిర్‌లైన్స్ కు చెందిన ఫ్లైట్ J2 8243లో కీలకమైన వ్యవస్థలు విఫలం కావడంతోనే ప్రమాదం జరిగిందని నిపుణులు అనుమానిస్తున్నారు. ఈ విమానం బాకు నుంచి రష్యాలోని చెచెన్ ప్రాంతానికి చెందిన గ్రోజ్నికి ప్రయాణిస్తుండగా కజకిస్థాన్ లోని అక్టౌలో కూలిపోయిన విషయం తెలిసిందే. ఇది వేగంగా కిందికి దూసుకొచ్చి నేలను ఢీకొని ముక్కలుగా విరిగిపోయింది. కొన్ని భాగాలు పూర్తిగా దగ్ధమైనట్లు ప్రమాదానికి సంబంధించిన వీడియోల్లో స్పష్టంగా ఉంది. విమానంలోని కీలకమైన కంట్రోల్స్, బ్యాకప్ సిస్టమ్స్ విఫలమైనట్లు గుర్తించి ల్యాండింగ్‌కు ప్రయత్నిస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు ఇంటర్‌ఫాక్స్ న్యూస్ ఏజెన్సీ వెల్లడించింది. తొలుత ఈ విమానం ఓ పక్షిని ఢీకొనడంతో పైలట్లు అత్యవసరంగా ల్యాండింగ్‌కు ప్రయత్నించినట్లు రష్యా ఏవియేషన్ వాచ్‌డాగ్‌ను ఉటంకిస్తూ రాయిటార్స్ పేర్కొంది.

మరోవైపు అజర్‌బైజన్ ఎయిర్‌లైన్స్ ఈ ఘటనపై స్పందిస్తూ.. అక్టౌకు మూడు కిలోమీటర్ల దూరంలో ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేసిందని పేర్కొంది. అదనపు వివరాలు అందగానే అందిస్తామని పేర్కొంది. వాస్తవానికి గ్రోజ్నికి వెళ్లే మార్గంలో దట్టమైన పొగమంచు కమ్ముకొని ఉండటంతో దీనిని అక్టౌకు మళ్లించినట్లు వార్తలొచ్చాయి. ఈ విమానం నుంచి తమకు అత్యవసర ల్యాండింగ్ కోసం అభ్యర్థన వచ్చిందని అధికార వర్గాలు చెబుతున్నాయి.

**38మంది మృతి**

ఈ విమాన ప్రమాదానికి గురైన సమయంలో సిబ్బందితో సహా కలిపి దాదాపు 67 మంది అందులో ప్రయాణిస్తున్నారు. వీరిలో 38మంది మృతిచెందినట్లు కజకిస్థాన్ అధికారులు వెల్లడించారు. క్షతగాత్రులను చికిత్సనిమిత్తం ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. ఐదుగురి పరిస్థితి విషమంగా ఉండటంతో ఐసీయూలో చేర్పించారు. విమానంలోని వారిలో 37 మంది అజర్‌బైజన్, 16 మంది రష్యా, ఆరుగురు కజకిస్థాన్, ఒకరు కిర్గిస్థాన్‌కు చెందిన వారున్నారు.




## వెనక్కు తగ్గిన పుష్ప.. ఆ సాంగ్ డిలీట్!

**హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:**

సంధ్య థియేటర్ ఘనట వివాదం నేపథ్యంలో 'పుష్ప 2'టీమ్ కీలక నిర్ణయం తీసుకుంది. 'దమ్ముంటే పట్టుకో షెకావత్' అనే సాంగ్‌ను యూట్యూబ్ నుంచి తొలగించారు. సీఎం రేవంత్ రెడ్డి, పోలీసులను ఉద్దేశించే పాట రిలీజ్ చేశారనే ఆరోపణలతో టి సిరీస్ ఈ నిర్ణయం తీసుకుంది.

**ఏం టైమింగ్ సార్ అంటూ..**

ఈ మేరకు విచారణలో భాగంగా మంగళవారం చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌కు అల్లు అర్జున్ వెళ్తున్న సమయంలోనే ఈ సాంగ్ రిలీజ్ చేశారు. దీంతో క్షణాల్లోనే వైరల్ అయిన సాంగ్ పై 'ఏం టైమింగ్ సార్' అంటూ నెటిజన్లు కామెంట్ల వర్షం కురిపించారు. కొంతమంది సీఎం రేవంత్ రెడ్డి, పోలీసులను ఉద్దేశించే పాట రిలీజ్ చేశారనే ఆరోపించారు. దీంతో వివాదం మరింత పెంచేలా మారిన షెకావత్ సాంగ్ నుటి సిరీస్ నుంచి డిలీట్ చేసింది. కానీ ఇప్పటికే భారీస్థాయిలో షేర్ అయిన సాంగ్.. సోషల్ మీడియాలో అందుబాటులోనే ఉంది. ప్రస్తుతం ఈ సాంగ్ ట్విట్టర్ లో ట్రెండింగ్ లో ఉండటం విశేషం. దేశవ్యాప్తంగా పెను దుమారం రేపుతున్న ఘటన ఇప్పుడిప్పుడే కుదుటపడుతోంది. ఈ క్రమంలో ఇలాంటి పాట మరింత అగ్గిరాజేసే అవకాశం ఉంది. తెలంగాణ ప్రభుత్వం, సినీ ఇండస్ట్రీ మధ్య గురువారం చర్చలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలోనే పోలీసులు, సీఎం రేవంత్ ప్రభుత్వాన్ని మరింత రెచ్చగొట్టినట్లు అవుతుందని, ఇది తిరిగి తిరిగి తమ మెడకే చుట్టుకుంటుందని భావించిన నిర్మాతలు పాటను తొలగించినట్లు తెలుస్తోంది. ఇక ఈ ఘటనలో దిల్ రాజు కీలకంగా వ్యవహరిస్తున్నారు. 'గేమ్ ఛేంజర్' మూవీ ప్రమోషన్స్ ముగించుకుని అమెరికా నుంచి రాగానే సంధ్య థియేటర్ ఘటనపై స్పందించిన నిర్మాత.. ఇటు తెలంగాణ ప్రభుత్వం, అల్లు అర్జున్ మధ్య సయోధ్య కుదిర్చేందుకు ప్లాన్ చేస్తున్నారు. ఇందులో భాగంగానే గురువారం సినీ ప్రముఖులంతా ముఖ్యమంత్రి రేవంత్ ఇంటికి వెళ్తామని ప్రకటించారు. సమస్యను వీలైనంత త్వరగా సద్దుమణిగేలా సీఎంతో చర్చిస్తామని, తమనుంచి అన్ని విధాల సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని దిల్ రాజు తెలిపారు.

# గ్రామీణ బ్యాంకుల విభజన

**హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:**

గ్రామీణ బ్యాంక్‌ల విభజనకు ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయి. వరంగల్ కేంద్రంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస బ్యాంక్(ఏపీ జీవీబీ)కు తెలంగాణతో బంధం తెగిపోనుంది. ఏపీ జీవీబీని తెలంగాణ గ్రామీణ బ్యాంక్(టీజీబీ)లో విలీనం చేసేందుకు అంతా సిద్ధం చేశారు.

గ్రామీణ బ్యాంక్‌లన్నీ ఒకే గొడుగు కిందకు తీసుకురావాలనే కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో ఏపీ జీవీబీ అధికారులు ఒకడుగు ముందుకేసి విభజనకు సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఉన్న ఏపీ జీవీబీల్లో ప్రస్తుతం లావాదేవీలను సైతం నిలిపివేసి, విలీన ప్రక్రియకు సంబంధించి సాంకేతికపరమైన పనులను వేగవంతం చేశారు.

ఈ నెల 28 నుంచి 31 వరకు రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న ఏపీ జీవీబీల్లో బ్యాంకింగ్, ఆన్‌లైన్ సేవలు (యూపీఐ, ఏటీఎం, మొబైల్ బ్యాంకింగ్) అందుబాటులో ఉండవని ఇప్పటికే అధికారులు ప్రకటించారు. జనవరి 1నుంచి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస బ్యాంక్ ఉత్తరాంధ్ర జిల్లాలైన విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం ఉమ్మడి జిల్లాలకే పరిమితం కానుంది.

**ఉద్యోగుల పంపకాలు షురూ**

ఏపీ జీవీబీ 493 బ్రాంచిలు తెలంగాణలోనూ, 278 బ్రాంచిలు ఆంధ్రప్రదేశ్ (ఉత్తరాంధ్ర జిల్లాల్లో మాత్రమే)లో ఉన్నాయి. ఏపీ జీవీబీని టీజీబీలో విలీనం చేసే క్రమంలో వీటిలో పనిచేస్తున్న ఉద్యోగుల పంపకాలపై బ్యాంక్ ఉన్నతాధికారులు దృష్టి సారించారు. స్థానికత ఆధారంగా ఆయా రాష్ట్రాలకు వెళ్లేందుకు ఆప్షన్లు తీసుకుంటున్నారు.




అయితే తెలంగాణ నుంచి ఆంధ్రకు వచ్చేందుకు సుమారు 700 మందికి పైగా ఉన్నట్టు తెలుస్తోంది. వీరందరినీ విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం ఉమ్మడి జిల్లాల పరిధిలో ఉన్న బ్యాంక్‌ల్లో సర్దుబాటు చేయాల్సి ఉంది. వీరిని ఎప్పటిలోగా ఆంధ్రకు తీసుకొస్తారనే దానిపై స్పష్టత ఇవ్వాలని బ్యాంక్ ఉద్యోగ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

**కొత్తగా వచ్చే వారిని ఏం చేస్తారో?**

ఏపీ జీవీబీల్లో 150 ప్రొబేషనరీ ఆఫీసర్స్ (ఆఫీసర్స్ స్కేల్-1) పోస్టుల భర్తీ కోసం ఇటీవల ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఐబీపీఎస్ ద్వారా ఎంపికైన వారికి జనవరి 1న పోస్టింగ్‌లు (బ్యాంక్ అలాట్‌మెంట్) ఇవ్వనున్నారు. ఇదే ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారింది. సరిగ్గా జనవరి 1న తెలంగాణలోని ఏపీ జీవీబీ బోర్డులన్నీ టీజీబీగా మారబోతున్నాయి.

ఇదే రోజున కొత్త పీవోలకు బ్యాంక్ బ్రాంచి కేటాయింపు ఉత్తర్వులు జారీ కానున్నాయి. విశాఖ, శ్రీకాకుళం, విజయనగరం ఉమ్మడి జిల్లాలకు చెందిన అభ్యర్థులు స్థానికంగా పోస్టు దక్కించకోవటం కోసం తెలంగాణ రాష్ట్రాన్ని ఎంపిక చేసుకుని(వరంగల్ కేంద్ర కార్యాలయం కాబట్టి) పరీక్షకు హాజరవుతుంటారు. తెలంగాణ ఉన్న ఏపీ జీవీబీ బ్రాంచిలో పోస్టింగ్ వచ్చినా, తదుపరి బదిలీల్లో ఏపీకి రావొచ్చనే ధీమా ఉండేది.

కానీ తాజా పరిణామాలు ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన ఉద్యోగార్థులకు ఆందోళన కలిగిస్తున్నాయి. తెలంగాణను ఎంపిక చేసినా స్థానికతను పరిగణనలోకి తీసుకుని ఉత్తరాంధ్ర జిల్లాల్లో గల ఏపీజీవీబీలకు కేటాయిస్తారనే ఆశతో ఉద్యోగార్థులు ఎదురుచూస్తున్నారు.


**ఒకే గొడుగు కిందకు గ్రామీణ బ్యాంక్‌లు**

**రాష్ట్రంలో ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ (కడప హెడ్‌క్వార్టర్), చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్(గుంటూరు హెడ్ క్వార్టర్), సప్తగిరి గ్రామీణ బ్యాంక్ (చిత్తూరు హెడ్ క్వార్టర్) కార్యకలాపాలను నిర్వహిస్తున్నాయి. రీజినల్ రూరల్ బ్యాంక్(ఆర్ఆర్‌బీ)గా అభివర్ణించే ఈ మూడింటితో పాటు, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం ఉమ్మడి జిల్లాల్లో ఉన్న ఏపీ జీవీబీలను కలిపి రానున్న రోజుల్లో రాష్ట్రమంతా ఒకే రీజినల్ బ్యాంక్ పరిధిలోకి తీసుకొచ్చేలా శరవేగంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. అయితే వీటిని ఏ బ్యాంక్‌లో విలీనం చేస్తారు? దీనికి హెడ్ క్వార్టర్ ఎక్కడ నిర్ణయిస్తారనేది తేలాల్సి ఉంది.**



## ప్రజారోగ్యంతో చెలగాటం

**వడ్డేపల్లి,తెలంగాణ ముచ్చట్లు:**




:ఆకర్షణీయమైన ప్యాకింగ్, ఘుమఘుమలాడే వంటకాల వాసనలు, నోరూరించే ఆహార పదార్థాలు.. బయట హోటళ్లు, తోపుడుబండ్లలో కనిపిస్తుంటాయి. భోజన ప్రియులను ఆకట్టుకునే ప్రయత్నం బాగున్నా.. అందులో వినియోగించే నాసిరకం సరుకులు, హానికరమైన రంగులతో ముప్పు పొంచి ఉంది. ఉమ్మడి జిల్లాలో చాలా హోటళ్లు, తినుబండారాల తయారీదారులు నిబంధనలు పాటించకుండా ప్రజారోగ్యంతో చెలగాటం ఆడుతున్నారు.మహబూబ్‌నగర్‌లో ఆహార భద్రత టాస్క్‌ఫోర్స్ బృందం ఇటీవల పలు హోటళ్లు, ఆహార పదార్థాల తయారీ కేంద్రాలను పరిశీలించగా ఇవన్నీ తేటతెల్లం అయ్యాయి. నిబంధనలు గాలికి.. : మహబూబ్‌నగర్, నారాయణపేట, గద్వాల, వనపర్తి, నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రాలకు, నియోజకవర్గ కేంద్రాలకు వివిధ పనులపై నిత్యం సుమారు 80 వేల నుంచి లక్ష మందికి పైగా జనం రాకపోకలు సాగిస్తుంటారు. జిల్లాల పునర్విభజనతో ఆహార వ్యాపారాలు ఊపందుకున్నాయి. ఇబ్బడిముబ్బడిగా హోటళ్లు, బిర్యానీ పాయింట్లు, రెస్టారెంట్లు, టిఫిన్ సెంటర్లు, బేకరీలు, తినుబండారాల తయారీ కేంద్రాలు వెలిశాయి. ఉమ్మడి జిల్లాలో మొత్తం 1600 వరకు లైసెన్స్ ఆహార పదార్థాల తయారీ విక్రయశాలలున్నాయి. వీటితోపాటు రిజిస్ట్రేషన్ చేసుకున్నవి రూ.లక్షలోపు ఆదాయం సమకూరే కేంద్రాలు సుమారు 10 వేల వరకు ఉంటాయి. ఆహార పదార్థాల తయారీదారులు, విక్రేతలు ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఏఐ) ప్రమాణాలను పాటిస్తూ.. శుభ్రతతోపాటు తాజా సరకులతో పదార్థాలను తయారు చేయాలి. చాలా కేంద్రాలు ఈ నిబంధనలకు గాలికి వదిలేస్తున్నారు. చెడిపోయిన, కుళ్లిపోయిన పదార్థాలు, బూజుపట్టిన కూరగాయలు, రోజులకొద్దీ ఫ్రిజ్‌లో నిల్వ ఉంచిన పదార్థాలు, కాలం చెల్లిన మసాలాలు, నిత్యావసరాలు, నాసిరకం పిండి, వాడిన నూనెలు మళ్లీ వాడటం, కృత్రిమ రంగులు వినియోగించడం వంటివి చేస్తున్నారు. సిబ్బంది కొరత..: ఉమ్మడి జిల్లాలో ఆహార భద్రత శాఖలో సిబ్బంది కొరత వేధిస్తుండటంతో తనిఖీలు నామమాత్రంగానే ఉంటున్నాయి. రాష్ట్రస్థాయిలో ఏర్పాటు చేసిన ఫుడ్ సేఫ్టీ టాస్క్‌ఫోర్స్ బృందాలతో తనిఖీలు నిర్వహిస్తున్నారు. జిల్లాకో గెజిటెడ్ ఫుడ్ ఇన్‌స్పెక్టర్ ఉండాలి. పాలమూరులోని ఐదు జిల్లాల్లో ఈ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఫుడ్ సేఫ్టీ అధికారులు ఉండాలి. జిల్లాల్లో వారి బాధ్యతలను ఎన్‌సీడీ ప్రోగ్రాం వైద్యులు నిర్వహిస్తున్నారు. లైసెన్సులు వీరి ద్వారానే జారీ అవుతున్నాయి. సహాయక, కార్యాలయ సిబ్బంది జిల్లాకు ఐదుగురు చొప్పున ఉండాలి. మహబూబ్‌నగర్‌లో ముగ్గురు మినహా ఎక్కడా లేరు. ఉమ్మడి జిల్లాలో జోనల్ ఫుడ్ కంట్రోలర్, ఇద్దరు ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు, సహాయక సిబ్బంది మాత్రమే ఉన్నారు. మిగతా జిల్లాలకు ఇన్‌ఛార్జిలుగా వారే విధులు నిర్వహిస్తున్నారు. వీరిలో ఒకరు టాస్క్‌ఫోర్స్ బృందంలో ఉండటంతో తనిఖీలు అంతంత మాత్రంగానే ఉన్నాయి

## ఆస్తులు పంచి అనాథగా మృతి చెందిన సత్తెమ్మ..

- శవాన్ని ఇంట్లోకి తేనివ్వని బంధువులు

**జగిత్యాల,,తెలంగాణ ముచ్చట్లు:**



మాయమై పోతున్నడమ్మా.. మనిషన్నవాడు.. మచ్చుకైనా లేడు చూడు మానవత్వం ఉన్నవాడు అన్నాడు అందెశ్రీ. తన ఆస్తులను బంధువులకు పంచి.. అనాథగా పోయిందో అవ్వ. ఆస్తులు తీసుకున్న వారు ఆ ఇంట్లోకి శవాన్ని కూడా తేనివ్వలేదు..! ఇంటికి తాళం వేసుకొని భీష్మించారు. అంబులెన్స్ ఆరు గంటల పాటు ఆ ఇంటిముందు పడిగాపులు కాసింది. చివరకు పోలీసులు ఎంట్రీ ఇచ్చారు. ఇంటి తాళాలు పగులగొట్టి శవాన్ని తీసుకెళ్లారు. ప్రైవేటు వ్యక్తులతో అంత్యక్రియలు పూర్తి చేయించారు.

పట్టణానికి చెందిన సాదుల సత్తెమ్మ (85) అనారోగ్యంతో నిన్న మృతి చెందింది. ఆమె భర్త లక్ష్మణ్ 20 ఏండ్ల క్రితం చనిపోయాడు. అప్పటి సంతానం లేకపోవడంతో ఒంటరిగానే ఉంటోందామె. అనారోగ్యం బారిన పడ్డ సత్తెమ్మ.. చివరి రోజుల్లో తనకు ఇంత గంజిపోస్తారనే ఆశతో తన ఆస్తులన్నింటినీ సమీప బంధువులకు ఇచ్చేసింది. చికిత్స పొందుతూ నిన్న కన్నుమూసింది. అంబులెన్సులో మృతదేహాన్ని ఇంటికి తీసుకొచ్చారు. సత్తెమ్మ నుంచి ఇంటిని రాయించుకున్న బంధువులు అటువైపు చూడలేదు. ఆ ఇంటికి శవాన్ని తేనివ్వకపోగా తాళం వేసుకున్నారు. చుట్టు పక్కల వారు నచ్చజెప్పేందుకు యత్నించినా ఫలితం లేక పోయింది.

ఆరు గంటల పాటు శవంతో అంబులెన్స్ ఆరుబయటే నిలుచుంది. చివరకు పోలీసులు ఎంట్రీ ఇచ్చారు. తాళం పగులగొట్టి ఇంట్లోకి సత్తెవ్వ మృతదేహాన్ని తీసుకెళ్లారు. ఆస్తులు తీసుకున్న వారు సహకరించలేదు. చివరకు ప్రైవేటు వ్యక్తులతో చితికి నిప్పు పెట్టించాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ హృదయ విదారక దృశ్యాన్ని చూసిన పలువురు కన్నీరు పెట్టుకున్నారు.

## ఈ ఏడాది హైదరాబాద్ బిర్యానీదే హవా..

**హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:**



భోజన ప్రియులకు హైదరాబాద్ అంటే ఠక్కున గొర్తుచ్చేది బిర్యానీ. హైదరాబాద్ బిర్యానీకి ప్రపంచ వ్యాప్తంగా ఫ్యాన్స్ ఉన్నారు. వివిధ ప్రాంతాల నుంచి హైదరాబాద్ వచ్చిన వారు ఇక్కడి బిర్యానీ రుచి చూడకుండా వెళ్లరంటే అతిశయోక్తి కాదు. అంతలా ఆదరణ పొందింది హైదరాబాద్ బిర్యానీ. సామాన్యుల నుంచి సెలబ్రేటీల వరకు హైదరాబాద్ బిర్యానీ తినేందుకు ఇష్టపడుతుంటారు. సీజన్‌తో సంబంధం లేకుండా.., పండుగ ఏదైనా ముందు వరుసలో ఉండేది బిర్యానీయే. ఈ విషయం మరోసారి నిరూపితమైంది. ఈ ఏడాది హైదరాబాద్ నగరంలో అత్యధికంగా ఆరగించిన ఫుడ్ బిర్యానీయే. దేశంలోనే అత్యధికంగా నిమిషానికి 34 బిర్యానీలను ఆర్డర్ చేశారు.హైదరాబాద్‌కు సంబంధించి ప్రముఖ ఫుడ్ డెలివరీ యాప్ స్విగ్గి మంగళవారం ఆర్డర్ల వివరాలు వెల్లడించింది. ఈ ఏడాదిలో ఏకంగా 1.57 కోట్ల ప్లేట్ల బిర్యానీలను ఆరగించినట్లు రిపోర్టులో వెల్లడైంది. మధ్యాహ్నం, రాత్రి మాత్రమే కాకుండా తెల్లవారుజామున 4 గంటలకు సైతం బిర్యానీ ఆర్డర్ పెట్టినట్లు తెలిపారు. ఎక్కువ మంది చికెన్ బిర్యానీనే ఆరగిస్తున్నారని చెప్పారు. ఓ వ్యక్తి ఈ ఏడాదిలో 60 బిర్యానీల కోసం ఏకంగా రూ.18,840 ఖర్చుపెట్టాడు.టీ20 ప్రపంచకప్ సందర్భంగా 8.69 లక్షల బిర్యానీ ఆర్డర్లు వచ్చినట్లు చెప్పారు. ఇక బిర్యానీ తర్వాత.. టిఫిన్‌లలో దోశను ఎక్కువగా ఆర్డర్ చేశారు. దోశ ఆర్డర్లలో దేశంలోనే హైదరాబాద్ మొదటిస్థానంలో ఉంది. ఈ ఏడాది 17.54 లక్షల దోశ ఆర్డర్లు వచ్చినట్లు స్విగ్గీ వెల్లడించింది. ఒక్క స్విగ్గీ ఆర్డర్లే ఇలా ఉంటే మిగతా ఫుడ్ డెలివరీ యాప్స్, రెస్టారెంట్లో, వేడుకల్లో ఆరగించే విందులను కలుపుకొంటే బిర్యానీల సంఖ్య రెట్టింపుకన్నా ఎక్కువే ఉంటుందని అంటున్నారుఇక రంజాన్ 2024 సందర్భంగా స్విగ్గీలో 6 మిలియన్ ప్లేట్ల బిర్యానీని ఆర్డర్ చేసినట్లు ఈ నివేదికలో వెల్లడించారు. ఆ టైంలో కూడా హైదరాబాద్‌లో టాప్ ప్లేస్‌లో ఉంది. ఒక్క హైదరాబాద్ నుంచే 10 లక్షల ప్లేట్ల కంటే ఎక్కువ బిర్యానీలు ఆర్డర్ చేసినట్లు నివేదికలు వెల్లడించారు. దేశవ్యాప్తంగా బిర్యానీ ఆర్డర్లలో హైదరాబాద్ తర్వాత.. బెంగళూరు రెండో ప్లేస్‌లో ఉంది. బెంగళూరులో 7.7 మిలియన్ బిర్యానీలు ఆర్డర్ చేసినట్లు స్విగ్గీ నివేదికలో వెల్లడైంది.



# సూర్య 'రెట్రో'

కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో... సూర్య కథానాయకుడిగా ఓ చిత్రం తెరకెక్కుతోంది. సొంత నిర్మాణ సంస్థ 2డీ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై తన భార్య జ్యోతికతో కలిసి సూర్య స్వయంగా నిర్మిస్తున్నారు. పూజా హెగ్డే కథానాయిక. ఈ సినిమాకి 'రెట్రో' అనే పేరుని ఖరారు చేశారు. క్రిస్మస్ సందర్భంగా ఓ టీజర్‌ని విడుదల చేస్తూ, దాంతోపాటే పేరుని అధికారికంగా ప్రకటించారు. ఇదొక గ్యాంగ్‌స్టర్ డ్రామాగా... యాక్షన్, ప్రేమ, గాఢమైన భావోద్వేగాల మేళవింపుగా రూపొందుతున్న కథ అని తెలుస్తోంది. గ్యాంగ్‌స్టర్ అయిన కథానాయకుడు తాను ప్రయాణం చేస్తున్న హింస మార్గం నుంచి బయటకొచ్చి కొత్త జీవితాన్ని ప్రారంభిస్తానని తన ప్రేయసికి చెప్పే సన్నివేశాలు టీజర్‌లో కనిపిస్తాయి. అది జరిగిందో లేదో తెలియాలంటే సినిమా విడుదల వరకూ ఆగాల్సిందే. జయరామ్, కరుణాకరన్, జోజు జార్జ్ ఈ చిత్రంలో కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# సమంత ఇంకా దూరం దూరం..!



సౌత్ స్టార్ హీరోయిన్స్ లో ఒకరైన సమంత ఇప్పుడు ఆ సౌత్ ఇండస్ట్రీకి దూరమై పూర్తిగా బాలీవుడ్ లోనే సినిమాలు చేయాలని భావిస్తుందని తెలుస్తుంది. తెలుగు, తమిళ్ లో స్టార్ డం కొనసాగించిన సమంత ఇక మీదట తన కెరీర్ అంతా కూడా బాలీవుడ్ లోనే అని అనేస్తుందట. సౌత్ లో ఇక సినిమాలు చేయడం కష్టమే అని అన్నట్టు చెబుతుంది. దీనికి కారణం సౌత్ లో చేస్తే సినిమాలు చేయాలి లేదంటే లేదు. కానీ బాలీవుడ్ లో అయితే సినిమాలే కాదు వెబ్ సీరీస్ లతో కూడా అలరించే ఛాన్స్ ఉంటుంది.సమంత చేసిన రెండు బాలీవుడ్ సీరీస్ లు కూడా గ్రాండ్ సక్సెస్ అయ్యాయి. రాజ్ అండ్ డీకేతో చేతులు కలిపి సమంత చేసిన మొదటి వెబ్ సీరీస్ ఫ్యామిలీ మ్యాన్ 2 సూపర్ సక్సెస్ కాగా కొద్దిపాటి గ్యాప్ తర్వాత సమంత చేసిన సిటాడెల్ హనీ బన్నీ కూడా సూపర్ హిట్ అయ్యింది. బాలీవుడ్లో సక్సెస్ అంటే అది సినిమాల వల్లే కాదు వెబ్ సీరీస్ లతో కూడా పొందే ఛాన్స్ ఉందని కనిపెట్టిన సమంత ఇక మీదట అక్కడే వరుస వెబ్ సీరీస్ లను చేయాలని ఫిక్స్ అయ్యిందిఈ క్రమంలో తెలుగు నుంచి ఆఫర్లు వచ్చినా కూడా చేయడానికి ఆమె సుముఖంగా లేదని తెలుస్తుంది. సమంత ని ఆమె సౌత్ ఫ్యాన్స్ ఎంతో మిస్ అవుతున్నా కూడా తనకు నచ్చే కథ దొరికే వరకు ఇక్కడ సినిమాలు చేయడం కష్టమని తెలుస్తుంది. ఒకవేళ బాలీవుడ్ లో వరుస ప్రాజెక్ట్ లతో బిజీ అయితే మాత్రం తెలుగు, తమిళ పరిశ్రమల నుంచి ఆఫర్లు వచ్చినా కూడా చేయడం కష్టమవుతుంది. సమంత నిర్మాతగా మా ఇంటి బంగారం సినిమా అనౌన్స్ చేసింది. ఐతే అది ప్రకటించి ఏడాది పైన అవుతున్నా కూడా ఆ సినిమా గురించి ఎలాంటి అప్డేట్ ఇవ్వలేదు. అందుకే సమంత సౌత్ సినిమాలకు దూరం దూరంగా బాలీవుడ్ కి దగ్గర దగ్గరగా ఉందనిపిస్తుంది. ఈమధ్య అమ్మడు ఎక్కువగా ముంబైలోనే స్పెండ్ చేస్తుంది. చూస్తుంటే అటు ఇటు తిరిగలేక పూర్తిగా ముంబై షిఫ్ట్ అయిపోయినా ఆశ్చర్య పడాల్సిన అవసరం లేదని చెప్పొచ్చు. ఐతే అలా చేస్తే మాత్రం సమంత ఫ్యాన్స్ చాలా హర్ట్ అవుతారు.

## sports స్పోర్ట్స్



# ఇక ప్లేఆఫ్స్ పోరు

లీగ్ మ్యాచ్‌లతో అభిమానులను అలరించిన ప్రొ కబడ్డీ లీగ్ (పీకేఎల్) 11వ సీజన్‌లో ఇక ప్లేఆఫ్స్ పోరుకు రంగం సిద్ధమైంది. గురువారం ఎలిమినేటర్ మ్యాచ్‌లు జరగబోతున్నాయి. యూపీ యోధాస్‌తో జైపుర్ పింక్ పాంథర్స్, పట్నా పైరేట్స్‌తో యు ముంబా తలపడనున్నాయి. ఈ మ్యాచ్‌ల్లో గెలిచిన జట్లు.. శుక్రవారం సెమీస్‌లో హరియాణా స్టీలర్స్, దబంగ్ దిల్లీతో తలపడతాయి. లీగ్ దశ ముగిసే సరికి తొలి రెండు స్థానాల్లో నిలిచిన హరియాణా, దిల్లీ నేరుగా సెమీస్ చేరిన సంగతి తెలిసిందే. ఆదివారం ఫైనల్ జరుగుతుంది.



# అశ్విన్ సరసన బుమ్రా

సీసీ బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో అత్యధిక రేటింగ్ పాయింట్లు సాధించిన భారత ఆటగాడిగా ఫాస్ట్‌బౌలర్ బుమ్రా.. మాజీ స్పిన్నర్ అశ్విన్‌ను సమం చేశాడు. బుమ్రా నంబర్‌వన్ టెస్టు బౌలర్‌గా కొనసాగుతున్నాడు. ఆస్ట్రేలియాతో మూడో టెస్టులో 9 వికెట్లు పడగొట్టిన అతడు మరో 14 రేటింగ్ పాయింట్లు సంపాదించాడు. ప్రస్తుతం 904 పాయింట్లతో ఉన్నాడు. అశ్విన్ కూడా తన కెరీర్‌లో అత్యుత్తమంగా 2016లో 904 పాయింట్లకు చేరుకున్నాడు. ప్రస్తుత ర్యాంకింగ్స్‌లో బుమ్రా తర్వాత.. దక్షిణాఫ్రికా పేసర్ రబాడ (856) రెండో స్థానంలో ఉన్నాడు. హేజిల్‌వుడ్ (ఆస్ట్రేలియా-852)ది మూడో స్థానం. బ్యాటర్ల ర్యాంకింగ్స్‌లో ఇంగ్లాండ్ ఆటగాడు జో రూట్ (895) నంబర్‌వన్‌గా కొనసాగుతున్నాడు. బ్రూక్ (ఇంగ్లాండ్-876), విలియమ్సన్ (న్యూజిలాండ్-867), హెడ్ (ఆస్ట్రేలియా-825) తర్వాతి స్థానాలో ఉన్నారు. యశస్వి జైస్వాల్ (805) అయిదో స్థానంలో నిలిచాడు. రవీంద్ర జడేజా నంబర్‌వన్ ఆల్‌రౌండర్‌గా కొనసాగుతున్నాడు.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2013/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in